


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక · PEN POWER TELUGU DAILY · ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 210 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 6 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 210 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 6 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు

## ఎన్టీఆర్ జిల్లాలో చంద్రబాబు పర్యటన
## బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమానికి హాజరు
## అనంతరం మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమంలో పాల్గొన్న వైనం





పెన్ పవర్ డెస్క్: జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు. అక్కడ నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. "రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటుంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చాం"

"గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా,

వివరాలు 2లో..



# పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు



- షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 5 గంటలకు భద్రాచలం చేరుకోవాల్సిన పవన్
- సీతారాముల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలను సమర్పించాల్సిన డిప్యూటీ సీఎం
- పర్యటన రద్దు చేసుకున్నట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం

వివరాలు 2లో..

# జగన్-షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉంది

- జగన్ పై షర్మిల అనవసర ఆరోపణలు చేస్తున్నారన్న వేంపల్లి వివరాలు 2లో..
- షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉన్నాయని వ్యాఖ్య
- డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా షర్మిలను చంద్రబాబు తెరపైకి తెచ్చారని విమర్శ



# టీటీడీ ఛైర్మన్ కు బండి సంజయ్ లేఖ

- కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి 2023లో అనుమతి లభించిందన్న సంజయ్
- 10 ఎకరాల భూమిలో భూమిపూజ కూడా జరిగిందని వెల్లడి
- ఆలయ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగేలా చర్యలు తీసుకోవాలని విన్నపం



పెన్ పవర్ డెస్క్:టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోని అనేక దేశాలయాను

వివరాలు 2లో..

# RSS నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవులే

## రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్?గా మారింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఈ బిల్లును పలువురు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాస్తోందని.. రాజ్యాంగానికి విరుద్ధమని ప్రతిపక్షాలు ముక్త కంఠంతో విమర్శిస్తున్నాయి. ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, మహ్మద్ జావేద్ మరో అడుగు ముందుకేసి

వివరాలు 2లో..

# ఇది కాలం తెచ్చిన కరవు కాదు

- యాదాద్రి జిల్లాలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన కవిత
- చేతికొచ్చే దశలో పంటలు ఎండిపోయాయని ఆవేదన
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతులను వేధిస్తున్న అసమర్థ ప్రభుత్వం అని విమ ర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎండిన పంట పొలాలను కవిత పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.తన పర్యటనపై ఎక్స్ వేదికగా కవిత స్పందిస్తూ... ఇది కాలం తెచ్చిన కరవు కాదని... కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరవు అని మండిపడ్డారు. వలిగొండ

వివరాలు 2లో..

# పిఠాపురం నియోజకవర్గంలో రెండో రోజు నాగబాబు పర్యటన...

## టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య తోపులాట

- పిఠాపురం నియోజకవర్గంలో నాగబాబు పర్యటన
- నాగబాబు పర్యటన సందర్భంగా టీడీపీ, జనసేన పోటాపోటీ నినాదాలు
- వర్మను ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణుల అసంతృప్తి



వివరాలు 2లో..

# విశాఖలో రామానాయుడు స్టూడియోకు నోటీసులు

- వైజాగ్‌లోని రామానాయుడు స్టూడియోకు నోటీసులు జారీ చేసిన కలెక్టర్ హరీన్‌ధీర
- 2 వారాల సమయం ఇచ్చి, స్టూడియో యాజమాన్యం వివరణ తర్వాత తదుపరి చర్యలు
- గతంలో స్టూడియో నిర్మాణం కోసం 34 ఎకరాలకు పైగా భూమి కేటాయింపు
- అందులో హౌసింగ్ లేఅవుట్ చేయాలని స్టూడియో యాజమాన్యం ప్రతిపాదన
- ఇది నిబంధనలకు విరుద్ధమని, అందుకే నోటీసులు ఇస్తున్నట్లు కలెక్టర్ వెల్లడి

పెన్ పవర్ డెస్క్:వైజాగ్‌లోని రామానాయుడు స్టూడియోకు నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ హరీన్‌ధీర తెలిపారు. రెండు వారాల సమయం ఇచ్చి, వారి వివరణ తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో చిత్ర పరిశ్రమ, స్టూడియో నిర్మాణం కోసం 34 ఎకరాలకు పైగా

వివరాలు 2లో..




# బుల్లెట్లు పేల్చే టైమ్ క్లోజ్.. ఇక ఆయుధాలు వదలండి

## మావోయిస్టులకు అమిత్ షా కీలక పిలుపు



- బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్న అమిత్ షా
- 2026 మార్చి నాటికి నక్సల్స్ సమస్య అంతమవుతుందన్న అమిత్ షా
- ఆయుధాలు పట్టుకొని గిరిజనుల అభివృద్ధిని ఆపలేరన్న కేంద్ర మంత్రి

పెన్ పవర్ డెస్క్: భద్రతా దళాల చేతిలో వరుస ఎదురుదెబ్బలు తింటోన్న మావోయిస్టులకు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కీలక పిలుపునిచ్చారు. మావోయిస్టు సోదరులు ఇక ఆయుధాలు వదిలి.. జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. శనివారం (ఏప్రిల్ 5) ఛత్తీస్ గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో అమిత్ షా పర్యటించారు. ఈ సందర్భంగా దంతేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రతా దళాల ఉన్నతాధికారులతో అమిత్ షా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

వివరాలు 2లో..

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్ర విభూషణ'

- ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం
- మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'శ్రీలంక మిత్ర విభూషణ'
- ప్రధాని మోదీకి అందజేసిన అధ్యక్షుడు అనుర కుమార
- మూడు రోజుల పర్యటన కోసం శ్రీలంక వెళ్లిన ప్రధాని మోదీ

పెన్ పవర్ డెస్క్: ప్రధాని మోదీకి శ్రీలకంలో అరుదైన గౌరవం దక్కింది. శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్ర విభూషణ'తో అక్కడి ప్రభుత్వం సత్కరించింది.ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసినందుకు ప్రధాని మోదీకి ఈ అత్యున్నత పౌర పురస్కారం లభించింది.శ్రీలంక అత్యున్నత పౌర పురస్కారం మిత్ర విభూషణ పతకాన్ని అందుకున్న తర్వాత ప్రధాని మోదీ ఈ గౌరవాన్ని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం చేశారు. ఈ సత్కారానికి శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకేకు ప్రజలకు ఆయన థ్యాంక్స్ చెప్పారు. థాయిలాండ్ పర్యటన అనంతరం శ్రీలంకలో పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ. ఇరుదేశాల మధ్య స్నేహం, సరస్పర సహకారం గురించి శ్రీలంక కొత్త అధ్యక్షుడు అనుర కుమార

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# నక్సల్స్ శాంతి మంత్రం

ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో కొనసాగుతున్న గాలింపు చర్యలతో శాంతి చర్చలకు తాము సిద్ధమేనని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) ప్రకటించింది. గతంలో కూడా దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నక్సల్స్‌ను శాంతి చర్చలకు ఆహ్వానించడం ముఖాముఖి చర్చలు జరగడం తెలిసిందే. కానీ అవి చివరకు ఫలించలేదు. ఇప్పుడు మావోయిస్టుల్లో కూడా ఎన్నడూ లేని విధంగా నిస్పృహ ఆవరించినట్టు చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఇటీవల ఎన్‌కౌంటర్‌లో బయటపడిన ఒక లేఖ బట్టి తెలుస్తోంది. నక్సలైట్లకు సురక్షిత ప్రాంతమంటూ లేకుండా పోయిందని ఆ లేఖ వెల్లడించింది. అయితే ఇప్పుడు శాంతి చర్చలు జరిపేందుకు అనువైన వాతావరణం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) డిమాండ్ చేసింది. ఆ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో తాజాగా విడుదల చేసిన లేఖ వెలుగులోకి వచ్చింది. అయితే మావోలు కొన్ని షరతులు విధించారు. చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలి), ఒడిశా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలని డిమాండ్ చేశారు. విప్లవ ప్రభావిత ప్రాంతాల్లో సాయుధ బలగాలతో కొత్త క్యాంపులు ఏర్పాటు చేయొద్దన్నారు. ఈ షరతులకు ఒప్పుకుంటే తక్షణమే కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటించారు. ఆపరేషన్ కగార్ పేరుతో సాధారణ ఆదివాసీ ప్రజానీకంతోపాటు అగ్రనేతల వరకు 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, అనేక మందిని చిత్రహింసలకు గురిచేసి చంపేస్తున్నారని, అందుకే ఈ యుద్ధాన్ని జినోసైడ్ (నరసంహారం)గా పేర్కొంటున్నట్టు వెల్లడించింది. ఈ లేఖకు చత్తీస్‌గఢ్ సిఎం విజయశర్మ స్పందించారు. మొదట ఈ లేఖ సాధికారత ఎంతవరకు ఉందో పరిశీలిస్తామని పేర్కొన్నారు. గతంలో కూడా కొన్ని సందర్భాల్లో శాంతి చర్చలకు మావోయిస్టులు పిలుపునిచ్చారన్నారు. అయితే ఇప్పుడు శాంతి చర్చలకు మావోయిస్టులు విధించిన డిమాండ్లను పరిగణనలోకి తీసుకునేది లేదన్నారు. గతంలో ప్రభుత్వం శాంతిచర్చల కోసం కమిటీలను ఏర్పాటు చేసిందని, ఇప్పుడు మావోయిస్టులే శాంతి చర్చలకు సిద్ధం అవుతుంటే వారు ఒక కమిటీ లేదా ఒక ప్రతినిధిని నియమించాలని ముఖ్యమంత్రి విజయశర్మ సూచించారు. 2026 మార్చి 31 లోగా చత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు అన్నవారెవరూ లేకుండా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. భద్రతా దళాలు నిత్యం దండకారణ్యాన్ని జల్లెడపడుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం కల్పిస్తూ మరోవైపు నక్సల్ గాలింపు ముమ్మరం చేసింది. ఈ ద్విముఖ వ్యూహం బాగానే పని చేసిందని చెప్పవచ్చు. ఇదంతా ఒక్క రోజులోనే జరిగిందనడం పొరపాటు. నిఘా వర్గాలను బలోపేతం చేశారు. భద్రతా దళాల సాయంతో మావోల పట్టున్న ప్రాంతాలను నిర్వీర్యం చేయగలిగారు. అత్యాధునిక డ్రోన్లు, నిఘా పరికరాలు, కృత్రిమ మేథ, ఉపగ్రహ ఛాయాచిత్రాల వంటి సాయంతో నక్సల్ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలుగుతున్నారు. అలాగే నక్సల్స్ ఆర్థిక మూలాలపై కూడా దాడులు జరుగుతున్నాయి. ఎన్‌ఐఎ, ఇడి వంటి కేంద్ర సంస్థలు కొన్ని కోట్ల రూపాయల నిధులను స్వాధీనం చేసుకుంటున్నాయి. నక్సల్స్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న వారిని కూడా కట్టడి చేయగలిగారు. ఇవన్నీ ఒకవైపు సాగిస్తూనే నక్సల్ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు బాగా విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2014 నుంచి 2024 మధ్య కాలంలో ఆయా ప్రాంతాల్లో దాదాపు 11,503 కిలోమీటర్ల జాతీయ రహదారులు, 20 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులు ఏర్పాటయ్యాయి. దీనివల్ల అక్కడి ప్రజల జీవన విధానాల్లో, ఆర్థిక పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. వెయ్యికి పైగా బ్యాంకు శాఖలు, 937 ఎటిఎంల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. 2004–2014 మధ్యకాలంతో పోలిస్తే ఇప్పుడు హింసాత్మక సంఘటనలు సగానికి సగం తగ్గాయి. ఏడాది కాలంలోనే చత్తీస్‌గఢ్ ప్రాంతంలో 380 మంది నక్సల్స్ ప్రాణాలు కోల్పోయారు. 1194 మంది అరెస్టు కాగా, 1045 మంది లొంగిపోయారు. వాస్తవంగా చెప్పాలంటే నక్సలిజ ప్రభావం చాలా వరకు తగ్గిందనే చెప్పవచ్చు. ఒకప్పుడు మావోయిజానికి ఆదివాసీ యువకులు విపరీతంగా ఆకర్షితులయ్యేవారు. కానీ అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. భూస్వాములకు వ్యతిరేకంగా వర్గపోరాటం సాగించడమే లక్ష్యంగా నక్సల్స్ సాగుతున్నప్పటికీ చత్తీస్‌గఢ్‌లో ధనిక రైతులే తప్ప భూస్వాములు ఎవరూ లేరు. ఇప్పుడు అటవీ భూముల్లోని ఖనిజాల కోసం ఆరాటం పడుతున్న కార్పొరేట్ సంస్థల పైనే ఆదివాసీలు వర్గ పోరాటం చేయాలి. లేదా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ యంత్రాంగంపై పోరాటం చేయాలి. కానీ ఆర్థిక బలోపేతమే ముఖ్యమనుకుంటున్న ప్రజల ఆలోచనలు ఈ పోరాటాలకు కలిసిరావడం లేదు. మావోయిస్టులతో ప్రభుత్వ చర్చల విషయం ఎన్నోసార్లు వినిపించినా, అది పెద్ద స్థాయిలో కార్యరూపం దాల్చింది మాత్రం 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో. వైఎస్ రాజశేఖర రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం – మావోయిస్టుల మధ్య శాంతి చర్చలు జరిగాయి. 2004 అక్టోబర్ 15 నుంచి 18 వరకు చర్చలు జరిగాయి. ఈ చర్చలకు ముందే, పీపుల్స్ వార్ గ్రూపు మిగిలిన సంస్థలతో కలసి భారత కమ్యూనిస్టు పార్టీ ? మావోయిస్టుగా అవతరించింది. నల్లమల అటవీ ప్రాంతం నుంచి బయటి ప్రపంచంలోకి వచ్చిన మావోయిస్టులు, హైదరాబాద్‌లోని మంజీరా ప్రభుత్వ గెస్ట్ హౌస్‌లో బస చేశారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ భవనంలో చర్చలు జరిగాయి. ప్రభుత్వంతో పాటు విరసం నాయకులు వరవరరావు, కళ్యాణ రావు వంటి వారు ఈ చర్చలు కార్యరూపం దాల్చడానికి కృషి చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎస్‌ఆర్ శంకరన్ వంటి వారు మధ్యవర్తిత్వంలో కీలకంగా వ్యవహరించారు. మావోయిస్టు పార్టీ తరపున రామకృష్ణ, సుధాకర్, గణేశ్, జనశక్తి నుంచి అమర్, రియాజ్ వంటి వారు ఈ చర్చల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున అప్పటి హోం మంత్రి జానా రెడ్డి సహా 8 మంది బృందం చర్చల్లో పాల్గొంది. భూమి లేని వారికి భూమి పంపిణీపై ప్రధానంగా అప్పటి చర్చలు సాగాయి. చర్చలు సానుకూలంగా జరిగాయని, మళ్లీ చర్చలు జరుపుతామని మొదట్లో ప్రకటించినా, మొత్తంగా ఆ చర్చలు సఫలం కాలేదు. 2005 జనవరి 17న తాము చర్చల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది మావోయిస్టు పార్టీ. 2004 ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ హయాంలో మావోయిస్టుల ఏరివేతను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎలా చురుగ్గా చేపట్టిందో, ఈ చర్చల విఫలం తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలానే మావోయిస్టుల ఏరివేతను కొనసాగించింది తరువాత కూడా ఈ చర్చల అంశం చర్చకు వస్తూనే ఉంది. అనేకసార్లు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి, మావోయిస్టుల నుంచి కూడా శాంతి చర్చలకు సిద్ధమే అనే ప్రకటనలు ఇవ్వడం, దానికి మావోయిస్టులు షరతులు పెట్టడం సాధారణం అయింది. కొన్నిసార్లు ప్రభుత్వం తరపున వచ్చిన ప్రకటనలు మోసపూరితమైనవిగా మావోయిస్టులు ప్రకటించిన సందర్భాలున్నాయి. కానీ, ఏదీ పక్కాగా ముందుకు వెళ్లలేదు. లేఖలకే పరిమితమైంది. ఇప్పుడు తాజాగా ఈ చర్చల అంశం మరోసారి ముందుకొచ్చింది. నిషేధిత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టులు)తో చర్చలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఛత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ తెలిపారు. అయితే మావోయిస్టుల లేఖ ప్రామాణికతను ఇంకా ధృవీకరించాల్సి ఉందని మీడియాకు చెప్పినట్టు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం పేర్కొంది.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క బుల్లెట్ కూడా పేల్చాలని అనుకోవడం లేదని, అందుకే పునరావాస విధానాన్ని మళ్లీ తీసుకొచ్చామని మరోసారి చెప్పదలుచుకున్నాను. చాలా మంది (నక్సల్స్) లొంగిపోయారని, వారి జీవితాలను సుస్థిరంగా ఉంచే ప్రయత్నంతో పునరావాసం కల్పిస్తున్నారని చెప్పారు. పోలీసు శిబిరాల ఏర్పాటును ఆపాలని మావోయిస్టులు కోరుతున్నారు. ప్రభుత్వం పోలీసు శిబిరాలు ఏర్పాటు చేయడం ఆపేస్తే యుద్ధాన్ని విరమిస్తామని మావోయిస్టులు చెబుతున్నారు. మీరు విరామం ఇవ్వాలనుకుంటున్న ఈ యుద్ధం లాంటి పరిస్థితి ఏమిటి? యుద్ధ వాతావరణం లేదు... మీరు (మావోయిస్టు) నిజంగా చర్చ కోరితే మేం సిద్ధంగా ఉన్నాం. చర్చల కోసం మీరు ఒక వ్యక్తిని లేదా కమిటీని పంపవచ్చు లేదా మీకు నచ్చిన ఛానల్‌ను ఎంచుకోవచ్చు" అని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలపైనే దృష్టి పెడుతున్నారు. ఎన్నికల్లో పాల్గొంటున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలవడం దీనికి ఉదాహరణ. అలాగే నక్సల్స్ పేరుతో దొరికినవారందరినీ పిట్టల్లా కాల్చి చంపినంత మాత్రాన విప్లవ ఉద్యమాలు ఆగిపోవు, అన్యాయాలు, అక్రమాలు ఎక్కడ జరిగినా ఎదిరించడానికి పోరాటాలు సాగుతూనే ఉంటాయి. బాధితులు, ధీనులు, అణగారిన ప్రజలు తమ తరపున పోరాడే వారికి ఆశ్రయం కల్పిస్తూనే ఉంటారు. విప్లవ భావజాలంతో మళ్లీ మళ్లీ చైతన్యవంతులవుతూనే ఉంటారు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వం పరిశీలిస్తేనే శాంతికి మార్గం ఏర్పడుతుంది

# ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు

- మొదటి పేజీ తరువాయి

15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండించే బాధ్యత తీసుకుంటాం. ఏటూరు–మొగులూరు కాజ్‌వే నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేస్తాం. సుబాబుల్ రైతులకు న్యాయం చేస్తాం. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారందర్నీ గౌరవించి ముందుకు తీసుకొస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నాం. రైల్వే జోన్‌ను సాధించాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నాం. పీ–4 ద్వారా మరిన్ని కార్యక్రమాలు సాధిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

**కొందరు గుర్తింపు, గౌరవం కావాలనుకుంటారు... కానీ!: సీఎం చంద్రబాబు**

సమాజానికి ఏదైనా మంచి చేసినప్పుడు తృప్తి కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుర్తింపు, గౌరవం కావాలని కొందరు అనుకుంటుంటారు... డబ్బుతో ఎప్పుడూ గౌరవం రాదు... సమాజానికి మంచిపని చేస్తేనే గౌరవం, గుర్తింపు లభిస్తుంది... అని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం ముప్పాళ్లలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం ముగిసిన అనంతరం చంద్రబాబు మార్గదర్శి–బంగారు కుటుంబం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గ్రామంలో 41 పేద కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రజా వేదిక సభలో బంగారు కుటుంబ సభ్యుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్గదర్శి గోగినేని రవిచంద్రను సన్మానించారు. అనంతరం సీఎం మాట్లాడారు.

**ప్రపంచంలోనే అద్భుత కార్యక్రమం పీ4**

'మార్గదర్శి-బంగారు కటుంబం' ఒక చరిత్రాత్మక కార్యక్రమం. ఇటువంటిది ప్రపంచంలో ఎక్కడా లేదు. ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతో పాటు ఆర్థిక సంస్కరణలు కూడా తీసుకొచ్చాయి. పేదరికం వెంట తెచ్చుకుంటే వచ్చేది కాదు. కొందరు తరతరాలు పేదరికంలోనే ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. పీ4 ద్వారా పేదలకు సహకారం అందుతుంది. భారతరాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్‌కు ఆ రోజుల్లో బరోడా మహారాజు ఆర్థిక సహకారం అందించారు. లండన్ వెళ్లి చదువుకోవడానికి చేయూతనిచ్చారు. దేశం మెచ్చుకునే మేధావిగా అంబేద్కర్ తయారయ్యారు. అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తి వెనక కూడా అయ్యంగార్ ఉన్నారు. కలాంను అయ్యంగార్ శిష్యుడిగా దగ్గరకు తీసుకుని గణితం, సైన్స్ నేర్పించి శాస్త్రవేత్త అవ్వడానికి సాయపడ్డారు. వివేకానందను రామకృష్ణ పరమహంస తీర్చిదిద్దారు... అని సీఎం వివరించారు.

**పేద పిల్లలు పైకి ఎదగాలి**

స్వాతంత్ర్య సమరయోధులు గాంధీ అయినా, ఎన్టీఆర్, మోదీ, నేను చిన్న కుటుంబాల్లోనే పుట్టాం. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని అంచలంచెలుగా ఎదిగాం. మీ పిల్లలు కూడా ఇదే విధంగా పైకి రావాలి. అందుకే ఈ పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పేద కుటుంబాలను పేదరికం నుంచి పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ పీ4 తెచ్చాం. ఈ గ్రామంలో గుర్తించిన 41 బంగారు కుటుంబాలతో పాటు ఎవరైనా బంగారు కటుంబంలో చేరే వారికి అవకాశం కల్పిస్తాం. బాగా చేసిన మార్గాదర్శులను గౌరవించి, సన్మానిస్తాం... అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మార్గదర్శులు మాట్లాడుతూ...**

తోటకూరి శ్రీనివాసరావు, గ్రీన్ వే గ్రూప్ ఆఫ్ కంపెనీ

పరిటాలలో మేము బ్రిక్స్ ఫ్యాక్టరీ పెట్టాం. జన్మభూమి కార్యక్రమం రూపంలో పీ4 వచ్చింది. మేం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకున్నాం. ప్రతిరోజూ ఇద్దరు ముగ్గురితో మాట్లాడి నాలుగైదు కుటుంబాలు దత్తత తీసుకునేలా చేస్తాం. మాకు దాదాపు 500 కన్సల్టెన్సీలతో సంబంధాలు ఉన్నాయి. డిజిటల్ మార్కెట్‌లో ఈ పీ4 ప్రమోట్ చేస్తాం. ఒక 1000 కుటుంబాలు బంగారు కుటుంబంలో ఎంపికయ్యేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తాను.

**జయేష్ కుమార్ షా, ట్విల్స్ క్లాతింగ్ ఇండియా డైరెక్టర్**

మేం ఈ నేలపై పుట్టి పెరిగాం. మాకు ఈ జన్మభూమి చాలా ఇచ్చింది. వచ్చిన అవకాశాలతో వ్యాపారం చేసి పైకి ఎదిగాం. మాకు ఎంతో ఇచ్చిన ఈ సమాజానికి తిరిగి ఇచ్చే బాధ్యత ఉంది. ఈ పీ4 గురించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చెప్పినప్పుడు చాలా సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చింది. నాకు ఏ బాధ్యత అప్పగించినా తప్పకుండా ముందుకు తీసుకెళ్తాను.

**మధుసూధన్ రావు, కేసీపీ ఇండియా షుగర్ ఫ్యాక్టరీ ప్రతినిధి**

ఈ పీ4 వినూత్న కార్యక్రమం. దేశంలోనే ఇది మొట్టమొదటి కార్యక్రమం. పేదరిక నిర్మూలన కోసం మీరు వేసిన అడుగులో మేం అడుగుల వేస్తాం. ముక్త్యాల గ్రామాన్ని మేం దత్తత తీసుకున్నాం. గ్రామంలో 800 మందికి హెల్త్ కార్డులు అందించాం. ముప్పాలలో వేల్పుల మణెమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకుంటాం. ఆ కుటుంబంలోని విద్యార్థులకు విద్యకు అవసరమైన సాయాన్ని అందిస్తాం.

**వల్లభనేని రామకృష్ణ, అంబా కోచ్ బిల్డర్స్**

మీ స్ఫూర్తితో మేం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుంటాం. విద్య, వైద్యానికి సంబంధి కుటుంబ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం.

# RSS నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవులే

- మొదటి పేజీ తరువాయి

వక్ఫ్ సవరణ బిల్లుపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇలా వక్ఫ్ సవరణ బిల్లు అంశం వాడీవేడీగా ఉన్న క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు."భారత దేశంలో అతిపెద్ద భూస్వాములు కాథలిక్ సంస్థలే.. దాదాపు 7 కోట్ల హెక్టార్ల భూమిని ఆ సంస్థలు కలిగి ఉన్నాయి. క్యాథలిక్ సంస్థలు అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయి' అని ఆర్ఎస్ఎస్?కు సంబంధించిన ఆర్గనైజర్ వైబ్?సైట్ కథనం ప్రచురించింది. ఈ కథనాన్ని లక్ష్యంగా చేసుకుని బీజేపీ దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్?పై రాహుల్ గాంధీ విమర్శలు ఎక్కుపెట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా ముస్లింలపై దాడి చేశారు.. ఇక ఆర్ఆర్ఎస్ నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవ సమాజమే కావచ్చని రాహుల్ గాంధీ ఆరోపించారు. "వక్ఫ్ బిల్లు ముస్లింలపై దాడి చేస్తుందని చెప్పా. ఇప్పుడు ఆర్ఎస్ఎస్ మరో వర్గాన్ని (క్రైస్తవ) లక్ష్యంగా చేసుకుంది. దానికి ఆర్గనైజర్ కథనమే ఒక ఉదాహరణ. ఆర్ఎస్ఎస్ క్రైస్తవుల వైపు దృష్టి సారించడానికి

ఎక్కువ సమయం పట్టలేదు. అటువంటి దాడుల నుండి మన ప్రజలను రక్షించే ఏకైక అస్త్రం రాజ్యాంగం. –దానిని రక్షించడం మన సమిష్టి విధి" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేష్ చెన్నితల కూడా ఆర్గనైజర్ కథనంపై స్పందించాడు. ఈ కథనాన్ని "దుర్భరమైనది" ఆయన అభివర్ణించాడు. బీజేపీ నెక్స్ట్ టార్గెట్ కాథలిక్ సంస్థల యాజమాన్యంలోని ఆస్తులను నియంత్రించడమేనని ఆరోపించారు. బీజేపీ నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవులేనని వక్ఫ్ బిల్లు ఆమోదం సమయంలోనే కాంగ్రెస్ నేతలు, రాహుల్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు.

# టీటీడీ ఛైర్మన్ కు బండి సంజయ్ లేఖ

- మొదటి పేజీ తరువాయి

టీటీడీ ఆదుకోవడం గొప్ప విషయమని లేఖలో ఆయన ప్రశంసించారు. దేశ వ్యాప్తంగా ధర్మ ప్రచారం చేయడంతో పాటు, హిందూ దేవాలయాల నిర్మాణానికి టీటీడీ ఎంతో కృషి చేస్తోందని కితాబునిచ్చారు. 2023లో కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని, అదే ఏడాది మే 31న 10 ఎకరాల భూమిలో భూమిపూజ కూడా జరిగిందని బండి సంజయ్ తెలిపారు. అయితే, ఆ తర్వాత ఆలయం నిర్మాణం దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు. టీటీడీ నిర్మించే ఆలయం కోసం కరీంనగర్ తో పాటు చుట్టుపక్కల జిల్లాల భక్తులు కూడా ఎదురు చూస్తున్నారని.... ఆలయ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# విశాఖలో రామానాయుడు స్టూడియోకు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

భూమి కేటాయించామని, 15.17 ఎకరాలు హౌసింగ్ లేఅవుట్ కోసం మార్పు చేయాలని వారు ప్రతిపాదించారని తెలిపారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, అందుకే నోటీసులు ఇస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కాగా, రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపెట్టిన 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయించింది. నిర్దేశించిన ప్రయోజనం కోసం కేటాయించిన భూమిని అప్రయోజనం కోసం వినియోగిస్తే రద్దు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం... రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. సిసోడియా ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తాజాగా నోటీసులు జారీ చేశారు.

# బుల్లెట్లు పేల్చే టైమ్ క్లోజ్.. ఇక ఆయుధాలు వదలండి

- మొదటి పేజీ తరువాయి

శాంతి సుస్థిరమైన భారత్ మోడీ సర్కార్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో బుల్లెట్లు పేల్చే టైం అయిపోయిం దని.. మావోయిస్టు సోదరులు ఇక ఆయుధాలు వదిలాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నక్సలైట్ రహిత గ్రామాల అభివృద్ధి కోసం కోటి రూపాయల నిధి కేటాయిస్తామని తెలిపారు. బస్తర్‌లో నక్సలిజం అంతమయ్యే దశలో ఉందని.. 2026 మార్చి నాటికి భారత దేశంలో నక్సలిజాన్ని అంతమొందిస్తామని పునరుద్ఘాటించారు.

"గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారు. 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ జన జీవన స్రవంతిలో కలిశారు. లొంగిపోయే మావోయిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని నేను మీకు హామీ ఇస్తున్నా. కానీ ఆయుధాలు మోసే మావోయిస్టులను భద్రతా దళాలు తగిన రీతిలో ఎదుర్కొంటాయి. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదు. భవిష్యత్తుకు చిహ్నం" అని హాట్ కామెంట్స్ చేశారు అమిత్ షా. కాగా, 2026 మార్చి నాటికి భారత్?ను నక్సల్ రహిత దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్న విషయం తెలిసిందే.

ఇందులో భాగంగా ఆపరేషన్ కగార్ చేపట్టిన భద్రతా దళాలు మావోయిస్టుల కంచుకోట దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలోనే భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరుగుతోన్న ఎదురు కాల్పుల్లో నక్సలైట్లకు భారీ ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. గడిచిన మూడు నెలల్లోనే దాదాపు 300 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇందులో మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, ఇతర కీలక నేతలు ఉండటం గమనార్హం. చలపతి, సుధాకర్, రేణుక వంటి అగ్ర నాయకుల మరణంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురు దెబ్బలు తగులుతున్నాయి.

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్ర విభూషణ'

- మొదటి పేజీ తరువాయి

దిసానాయకేతో చర్చించారు. రెండు దేశాల మత్స్యకారుల సమస్యలు, పరిష్కారం, ఖైదీలుగా ఉన్న మత్స్యకారుల విడుదల చేయాలని వారి పడవలను అప్పగించాలని ఇరు దేశాల మధ్య ఒప్పందంపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు గుజరాత్ లోని ఆరావళి పర్వతాల్లో లభించిన పురాతన సాంప్రదాయ వస్తువులను శ్రీలంకకు పంపిస్తున్నట్లు ప్రధానిమోదీ ప్రకటించారు.

# ఇది కాలం తెచ్చిన కరవు కాదు

- మొదటి పేజీ తరువాయి

మండలం టేకులసోమారంలో సాగునీరు అందక చేతికొచ్చే దశలో పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

దుఃఖంలో ఉన్న రైతులను చూస్తే గుండె తరుక్కుపోయిందని అన్నారు. నీటి నిర్వహణపై అవగాహన లేక పంట పొలాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెట్టిందని విమర్శించారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని చెప్పారు.

# పిఠాపురం నియోజకవర్గంలో రెండో రోజు నాగబాబు పర్యటన...

## టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య తోపులాట

**పెన్ పవర్ డెస్క్:** జనసేన ఎమ్మెల్సీ నాగబాబు పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన పర్యటన సందర్భంగా ఇబ్బందికర పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ఈరోజు కుమారపురం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు, విరవ గ్రామం నుంచి గోకివాడ బ్రిడ్జి వరకు నిర్మించిన తారు రోడ్డును నాగబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేశారు. జై వర్మ, జై టీడీపీ అని టీడీపీ కార్యకర్తలు... జై పవన్ కల్యాణ్, జై జనసేన అంటూ జనసేన కార్యకర్తలు జెండాలు ఊపుతూ నినాదాలు చేశారు. ఒకరినొకరు తోసుకునే పరిస్థితి అక్కడ ఏర్పడింది. ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్చార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని తెలుస్తోంది. నిన్న గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ఏర్పాటు సందర్భంగా కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇరువర్గాలు పోటాపోటీగా నినాదాలు చేశాయి. ఈ క్రమంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు భారీ బందోబస్తుతో నాగబాబు వచ్చారు. అయినప్పటికీ ఈరోజు కూడా నిన్నటి సీన్ రిపీట్ అయింది. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది.

# జగన్-షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉంది

**పెన్ పవర్ డెస్క్:** ఆస్తుల పంపకానికి సంబంధించి వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అనవసర ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీశ్ రెడ్డి విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే ఆమెను సీఎం చంద్రబాబు తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉన్నాయని చెప్పారు. ఆ ఆస్తుల ఆస్తులు ఇవ్వలేదని షర్మిల అంటున్నారని సతీశ్ రెడ్డి విమర్శించారు. జగన్, షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉందని చెప్పారు. టీడీపీ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందని... ప్రజలను దాన్నుంచి డైవర్ట్ చేయడానికి షర్మిలను చంద్రబాబు తెరపైకి తెచ్చారని విమర్శించారు. చంద్రబాబుకు మేలు చేసేందుకే షర్మిల... జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దయింది. రేపు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణానికి పవన్ హాజరు కావాల్సి ఉంది. హైదరాబాద్ లోని నివాసం నుంచి రోడ్డు మార్గంలో సాయంత్రం 5 గంటలకు ఆయన భద్రాచలం చేరుకోవాల్సి ఉంది. రాత్రి భద్రాచలంలో బస చేసి, రేపు స్వామి వారి కళ్యాణానికి హాజరై ఏపీ ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలను సీతారాములకి సమర్పించాల్సి ఉంది. అయితే పవన్ పర్యటన రద్దు అయినట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం అందింది. తన పర్యటన వల్ల భక్తులకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో పవన్ తన పర్యటనను రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఈ నెల 11న ఒంటిమిట్టలో కోదండరాములవారి కళ్యాణోత్సవం జరగనుంది. ఏపీ ప్రభుత్వం తరపున స్వామివారికి ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు. జాగరపు శ్రీను ఆధ్వర్యంలో

**గాజువాక పెన్ పవర్, ఏప్రిల్ 05 :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మహాత్మా మదర్ తెరిస్ ఆశయాలతో జె ఎస్ ఫర్ పీపుల్ ఫౌండేషన్ ఫౌండర్ జాగరపు శ్రీను ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన జాగరపు శ్రీను రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ముందుగానే చక్కటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన జాగరపు శ్రీను ఈ యొక్క కార్యక్రమం లో గంట్యాడ గురుమూర్తి ,మార్థుపూడి పరదేశీ గారు, కరజాడ కృష్ణ , ములకలపల్లి వంశీ , దల్లి పైడికొండ , గోందేశీ అప్పారావు , స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..




పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# సామాజిక న్యాయం, విశిష్ట పార్లమెంటేరియన్






**విద్యతోనే జీవితానికి వెలుగు అని చాటి చెప్పి న మహానేత**

**బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్**

**బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్.**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 05 :** సామాజిక న్యాయమే ఊపిరిగా అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో మహోన్న తమైన సేవలందించిన సంస్కరణలయోధుడు, బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ అన్నా రు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయం తి సందర్భంగా శనివారం ఆర్కే బీచ్ పామ్ బీచ్ వద్ద అయన విగ్రహానికి అధికారులు, వివిధ సంఘాల నాయకులు తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితజాతు లపట్ల అవలంబించే అంటరానితనానికి, వారికి జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం జరపడానికి దళిత ప్రజలను సంఘటిత పరు స్తూ ఒక కార్యకర్తగా ఆయన ప్రజాజీవనంలోకి అడుగుపెట్టారని అన్నారు. సామాజిక న్యాయం, విశిష్ట పార్లమెంటేరియన్, దేశ తొలి కార్మిక శాఖా మంత్రి అలాగే ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో మహోన్నతమైన సేవలు అందించారని తెలిపా రు. కేంద్ర కార్మిక మంత్రిగా అమలు చేసిన కార్మి క చట్టాలు ఇప్పటికి అమలులో ఉన్నాయ ని కార్మిక సంక్షేమానికి ఎనలేని సేవలు అందించార ని అన్నారు. ఆయన కృషి, కష్టపడే తత్వం వల్ల దేశానికి ఉప ప్రధాని స్థాయికి ఎదిగారని అన్నా రు. దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. పార్లమెంటేరియన్ గా ఆయన నిర్వహించిన ప్రతి శాఖలోనూ ఎంతో ఉన్నతంగా పనిచేశారని కొనియాడారు. జిల్లాలో దళితుల కోసం ప్రభు త్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందని వాటి ని దళిత ప్రజలు అందిపించుకోవాలని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ సూచించిన విధంగా చదు వు ఒక్కటే భవిష్యత్తును మారుస్తుందని ప్రతి ఒక్కరు చదువుకోవాలని అదేవిధంగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఎం.ఎస్.ఎం. ఈ , స్టాండప్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా వంటి ప్రభుత్వ పథకాలను దళితులు అందిపు చ్చుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలో వెనుకబడిన కుటుంబాలను ఆదు కునేందుకు పి 4 కార్యక్రమం ద్వారా రూపకల్ప న జరుగుతుందని చెప్పారు. జిల్లాలో వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల చొరవతో వెనుక బడిన తరగతుల వసతి గృహాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహణకు చర్యలు తీసుకుంటామన్నారు. బీసీ, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలను దళితులు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. వెనుకబడిన తరగతులు, దళిత విద్యార్థుల్లో నైపుణ్యత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలు సంఘాల నాయకులు, కమిటీ సభ్యులు దళిత ప్రజల కోసం బాబు జగ్జీవన్‌రామ్ చేసిన ఎనలేని కృషిని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వంటి మహోన్నత వ్యక్తికి భారతరత్న అవార్డును అందించాలని అన్నారు. అలాగే జిల్లాలో వెనకబడిన తరగతుల వారికి నైపుణ్యా లు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలోసోషల్ వెల్ఫేర్ డెప్యూటీ డైరెక్టర్ రామారావు, జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి, జిల్లా అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్య పద్మ , మాదిగ కార్పొరే షన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, బి కళ్యాణ్ రావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ , విదసం ప్రెసిడెంట్ వెంకటరావు , ఏ. యూ రిటైర్డ్ ప్రొఫెసర్ సుబ్బారాయుడు,డి.వి ఎం.సి సభ్యులు పూండి మల్లేశ్వరరావు, డి రాజ బాబు , చొక్కాకుల రాంబాబు , ఏమోర్పీఎ స్ సభ్యులు అలమండ ప్రసాద్ , ఎస్సీ సెల్ ప్రెసి డెంట్ ఏ.రాజు , డిఎంసి సభ్యులు అంజి బాబు, శ్రీనివాసరావు , ఆకుల మాలతి సఫాయికర్మచారీస్, భీమసేన నాయకులు సిద్ధార్థ , జోసఫ్ సీనియర్ ఎస్సీ నాయకులు , వి చిరంజీవి , పెట్టి రమణ , వివిధ కుల సంఘ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# చెట్ల కింద గ్రామైక్య సంఘాల సమావేశం

**సమావేశాల కొరకు బిల్డింగ్స్ మంజూరు చేయాలని విజ్ఞప్తి**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 5:** ప్రభుత్వ డ్వాక్రా సంఘాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ గ్రామైక్య సంఘాల( వివోఏ) సమావేశాలకు వారు కూర్చునేందుకు సరైన స్థలం లేక చెట్ల క్రింద, వర్షం పడితే ఇతరుల గృహాల అరుగుల మీద సమావేశాలు నిర్వహిస్తున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో డ్వాక్రా సంఘాల నిర్వహణ చాలా బాగుంది.అయితే ప్రతినెల గ్రామైఖ్య సంఘాల సమావేశాలు నిర్వహించుకోవలసి ఉంటుంది. సమావేశంలో అప్పులు పొదుపుల గురించి , సంఘాల అభివృద్ధి గురించి సంఘ సభ్యులు చర్చించుకుంటూ ఉంటారు. అయితే ప్రతినెల నిర్వహించే సమావేశానికి సరైన భవన సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. గ్రామైక్య సంఘాల మహిళల సమావేశాల కొరకు ప్రభుత్వం బిల్డింగులు మంజూరు చేయాలని పలు గ్రామైక్య సంఘాల మహిళలు కోరుతున్నారు. వర్షం పడ్డ, భారీగా ఎండలు కాసిన బిల్డింగ్ మంజూరు చేస్తే గ్రామ ఐక్య సంఘాల సమావేశాలకు మహిళా మణులకు తోడ్పాటుగా ఉంటుందని దీంతో ఎటువంటి ఇబ్బంది లేకుండా సమావేశాలు హ్యాపీగా నిర్వహించుకోవచ్చునని కోరుతున్నారు. కావున అధికారులు, ప్రభుత్వం స్పందించి గ్రామైక్య సంఘాల సమావేశాలకు బిల్డింగులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

# పెద్దచెరువును ట్యాంక్ బండ్ మాదిరిగా అభివృద్ధి చేస్తాం



**–స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఏప్రెల్ 05)** :నర్సీపట్నం మున్సిపాలిటీలో పెద్దచెరువు ప్రాంతాన్ని ట్యాంక్ బండ్ మాదిరిగా అభివృద్ధి చేసేందుకు పట్టుదలతో కృషి చేస్తున్నారు. ఈ మేరకు శనివారం ఉదయం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో రోడ్లు మరియు భవనాలు శాఖ అధికారి ఎస్ ఈ సుధాకర్, పర్యాటక శాఖ అధికారి కె రమణ లతో చింతకాయల అయ్యన్నపాత్రుడు సమీక్ష నిర్వహించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న అయ్యన్నపాత్రుడు పెద్ద చెరువును ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయాలని భావించి, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించారు. అప్పట్లో పనులు ప్రారంభమయ్యాయి. అయితే, వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆ పనులు నిలిచిపోయాయి.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల వ్యవధిలోనే రూ.4.50 కోట్ల రూపాయలు రోడ్లు భవనాలు శాఖ ధ్వార నిధులను అయ్యన్న మంజూరు చేయించారు. ఈ ట్యాంక్ బండ్ వద్ద విగ్రహాలు, ఆధునిక లైటింగ్, భూసౌందర్యం, బ్యూటిఫికేషన్ అలంకరణతో కూడిన పూల తోటలు, ప్రతి విగ్రహం మధ్యలో స్టాల్స్ ఏర్పాటు వంటి అంశాలపై శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన అధికారులతో చర్చించారు. త్వరలోనే టెండర్ల ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు. ట్యాంక్ బండ్ అభివృద్ధి విషయంలో, నాణ్యత విషయంలోను, ఎటువంటి రాజీపడబోనని అధికారులకు అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో వివి రమణ, మున్సిపల్ కమిషనర్ జే సురేంద్ర, రోడ్లు భవనాల శాఖ అధికారులు ఈఈ విద్యాసాగర్, ఏ ఈ నారాయణరెడ్డి, ఏఈ ప్రసాద్, పర్యాటక శాఖ అధికారులు డిఈ స్వామి, టూరిజం మేనేజర్ ఎస్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అరకు ప్రెస్ క్లబ్ కు దిక్కెవరు.

**అధ్యక్ష, కార్యదర్శి ఎన్నికలకు మొగ్గుచూపుతున్న మీడియా పాత్రికేయ మిత్రులు.**





**అరకులోయ పెన్ పవర్ 4:**అరకులోయ మీడియా పాత్రికేయుల ప్రెస్ క్లబ్ కు దిక్కెవరనీ. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి నూతన ఎన్నికలు నిర్వహణ జరిగితే బాగుంటుందని కొందరు పాత్రికేయ మిత్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అరకులోయ ప్రెస్ క్లబ్ కు చాలా కాలం నుండి అధ్యక్షుడు,కార్యదశి లేక నిర్వహణ బాధ్యత గాలికి వదిలేశారని.నిర్వహణ బాధ్యత ఎవరికి లేదని పలువురు గుసగుసలాడుతున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి ఎన్నికలకు నిర్వహణకు పలువురు పాత్రికేయులు మొక్కు చూపుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఒకవైపు శిథిల వ్యవస్థలో పాత ప్రెస్ క్లబ్ భవనం నిరుపయోగంగా మిగిలిందని, కొత్త ప్రెస్ క్లబ్ భవనం వినియోగంలో లేక నిరుపయోగంగా మిగిలిందని పలువురు మీడియా పాత్రికేయ మిత్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిలో ఉన్న పాత ప్రెస్ క్లబ్ భవనం వినియోగంలో లేక నిర్వహణ బాధ్యత లేక శిథిల వ్యవస్థలో చేరుకుందని, నూతన ప్రెస్ క్లబ్ భవనం గుత్తేదారుడికి నిర్మాణ వ్యయం బిల్లు ప్రభుత్వం చెల్లింకాలేదని బిల్లు బకాయి కారణంగా ప్రెస్ క్లబ్ మీడియా పాత్రికేయ మిత్రులు ఎప్పటికీ భవనం అప్పగించలేదని,గుత్తేదారుడు ఆ భవనం ముడిసరుకుల నిల్వ గోడౌన్ గా ఉపయోగిస్తున్నారని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రెస్ క్లబ్ నూతన ఎన్నికలు నిర్వహణ జరితేనే ప్రెస్ క్లబ్ భవనం వినియోగంలో వస్తుందని. నిర్వహణ బాధ్యతలు చూసుకుంటారని కొందరు విశ్వసిస్తున్నారు. మానవ సమాజంలో ప్రజా సమస్యలపై పోరాడే పాత్రికేయులు ప్రెస్ క్లబ్ సమస్యపై ప్రభుత్వం దృష్టికి తెలియపరచలేకపోతున్నారని అరకులోయలో గుసగుసలు వినిపిస్తున్నాయి.సుమారు 14 లక్షల రూపాయలతో టీడీపీ ప్రభుత్వం హయంలో అరకు ఎమ్మెల్యే కోటా నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనం ఎప్పటికీ సుమారు 10 సంవత్సరాలు గడుస్తున్న ప్రెస్ క్లబ్ భవనం సమస్య పరిష్కరించలేకపోతున్నారని ఈ ప్రాంతంలో వినిపిస్తున్న మాటలు. ప్రభుత్వం శాఖలలో లోటు పాట్లు, అవినీతి ఆరోపణలు,ప్రజలకు ప్రభుత్వనికి వారధిగా ఉండే మీడియా పాత్రికేయల సమస్యలు ఎవరు పరిష్కరిస్తారని అరకులోయ ప్రజల వాదన.అలాగే అరకులో మీడియా సంఘాలు కూడా సమిష్టిగా లేదనే వాదన గట్టిగా ఇక్కడ వినిపిస్తున్నా మాట..అరకు ప్రెస్ క్లబ్ అభివృద్ధి బావితరలవారి ఆదర్శం మార్గదర్శిగా భవిష్యత్ ఉండాలంటే ప్రెస్ క్లబ్ నూతన ఎన్నికలు నిర్వహణకు ఏర్పాట్లు చెయ్యాలని,ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించి చాలా కాలమైందని ఇప్పటికీ ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఊసే లేదని. తక్షణమే ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్నికలు నిర్వహించలేదు మీడియా పాత్రికేయులు సమావేశం కావాలని పలువురు పాత్రికేయ సభ్యులు సూచిస్తున్నారు.నూతన ప్రెస్ క్లబ్ భవనం సమస్య పరిష్కరించుసుకోవాలని పలువురు మీడియా పాత్రికేయులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భారత మాజీ ఉప ప్రధానీ, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి

**డా.బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి**

**జిల్లా ఎస్.సి విభాగం అధ్యక్షులు బోని శివరామ కృష్ణ**



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** విశాఖపట్నం మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం జయంతి కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమంలో మంత్రి , జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ముఖ్య అతి థిగా పాల్గొని పూలు మాల తో బాబూ జగ్జీవన్ రాం చిత్ర పటానికి నివాళి అర్పించడం జరిగింది. మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, పార్టీ కార్యాలయ పర్య వేక్షికులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు జాన్ వెస్లీ, పేర్ల విజయ్ చంద్ర, పార్టీ ముఖ్య నాయకు లు కొండా రాజీవ్ గాంధీ, జహీర్ అహ్మద్ జిల్లా అధికార ప్రతినిధులు అహ్మద్, మోల్లి అప్పారా వు , అల్లంపల్లి రాజు బాబు , జిల్లా కమిటీ స భ్యులు మంచా మల్లేశ్వరి, పత్తివాడ కనకరాజు, జిల్లా అనుబంధ విభాగా అధ్యక్షులు పెడాడ రమణి కుమారి , మారుతి ప్రసాద్, కర్రీ రాంరెడ్డి, సేనాపతి అప్పారావు, దేవరకొండ మార్కండే యులు, కార్పొరేటర్లు రెయ్యి వెంకటరమణ, కో సభ్యులు ఎం.డి షరీఫ్ ,పార్టీ నాయకులు బొం డా శీను, పత్తిపాడు వెంకటలక్ష్మి, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

:4 పెన్ పవర్ ఆదివారం 6 ఏప్రిల్ 2025

# దేవుళ్ళకే శఠగోపం...!

- మడులు, మాన్యాలున్నా బీదలైన దేవుళ్ళు
- దేవాలయాల్లో ధూప దీప నైవేధ్యాలు కరువు
- చాలీచాలని ఆదాయంతో అర్చకుల ఆకలి కేకలు
- దాతల సహాయంతో దేవాలయాలకు పునరుజ్జీవనం
- సాయం పొందాక దాతలను దూరం పెడుతున్న దేవాదాయ శాఖాధికారులు
- దేవాలయాల ఆస్తులను లెక్క తేల్చి జీర్ణావస్థలో ఉన్న దేవాలయాలను రక్షించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్-5,** పార్వతీపురం మన్యం జిల్లాలోని పలు దేవాలయాల దేవుళ్ళకే శఠగోపం పెట్టే పరిస్థితి నెలకొందని భారతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, జిల్లా నాయకులు కోల కిరణ్ కుమార్, మామిడి చంద్రకుమార్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని పలు దేవాలయాలు సంబంధిత శాఖ నిర్లక్ష్యం వల్ల జీర్ణావస్థకు చేరాయన్నారు. గోవుపాలు పితుక్కొని, మేత వేయని చందంగా... దేవాలయాల నుండి వచ్చే ఆదాయం తప్ప, దేవాలయాల అభివృద్ధికి దేవాదాయ శాఖ కృషి చేయకపోవడంతో పలు దేవాలయాలు నిరాధరణకు గురయ్యాయన్నారు. జిల్లాలో ఉన్న పలు దేవాలయాలకు విలువైన దేవుడి మాన్యాలైన భూములు, స్థలాలు, షాపులు, బంగారం, వెండి, లాకర్లు తదితర ఆస్తులున్నాయన్నారు. అవి కొంతమంది చేతిలో బందీగా మారాయన్నారు. దీంతో విలువైన ఆస్తులు ఉన్నప్పటికీ ఆయా దేవుళు ్ళ బీదలుగా మారారన్నారు. దేవుడి సొమ్ము స్వాహా చేసేందుకు అలవాటు పడిన కొంతమంది వలన జిల్లాలో దేవాలయాల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. అధికారుల కక్కుర్తి తీరు వలన కొంతమంది దేవాలయాల ఆస్తులను దర్జాగా అనుభవిస్తున్నారన్నారు. వారి నుండి వచ్చే ఆదాయానికి లెక్క డొక్కా లేదన్నారు. ఎంత వస్తుందో వచ్చింది ఎక్కడికి వెళుతుందో తెలియని పరిస్థితి అన్నారు. దేవాదాయ శాఖ నిరాదరణకు గురై శిథిలావస్థకు చేరిన దేవాలయాలకు భక్తులు రావడం కూడా తగ్గించారన్నారు. అది చూసిన కొంతమంది దాతలు దేవాలయాలను బాగు చేసేందుకు ముందుకొచ్చి లక్షల రూపాయలు పెట్టి దేవాలయాలను బాగు చేస్తే, ఆ సమయం గడిచాక దేవాదాయ శాఖ అధికారులు సిబ్బంది వారిని దూరం పెడుతున్నారు అన్నారు. ఆ పరిస్థితి చూసిన మిగతా దాతలు ముందుకు వచ్చే పరిస్థితి లేదన్నారు. దీనికి ఉదాహరణగా పార్వతీపురం రాయగడ రోడ్డు లో గల శ్రీ సీతారామస్వామి దేవాలయాన్ని ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు. ప్రస్తుతం పట్టణంలో ఎంతో పేరుగాంచిన శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం జీర్ణావస్థకు చేరుకుందన్నారు. అలాగే శ్రీ సీతారామస్వామి దేవాలయం, శ్రీ జగన్నాథ స్వామి దేవాలయం, శ్రీ గుంప సోమేశ్వర దేవాలయం, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం తదితర వాటికి మాన్యాలున్నప్పటికీ నిరాదరణకు గురవుతున్నాయన్నారు. ఆయా దేవాలయాలు దాతల సహాయంతో కొంతమేరకు నడుస్తున్నాయన్నారు. అలాగే పట్టణంలో గాంధీ సత్రం పరిస్థితి కూడా అంతే అన్నారు. ఆస్తులు స్థలాలు ఉన్నప్పటికీ నిరాధారణకు గురైందన్నారు. పార్వతీపురం జిల్లాలోని పలు దేవాలయాలు అరకొర ధూప దీప నైవేద్యాలతో అల్లాడుతున్నాయన్నారు. ఇక అర్చకుల పరిస్థితి భక్తులు రాకపోవటంతో ఆదాయం లేక, దేవాదాయ శాఖ ఆదుకోక, ఇచ్చే కొద్దిపాటి గౌరవ వేతనంతో ఆకలి కేకలు వేస్తున్నారన్నారు. ఆయా దేవాలయాల్లో భక్తులకు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. దేవాదాయ శాఖ అధికారులు దేవాలయాల నుండి వచ్చే ఆదాయంపై చూపించే ప్రత్యేక శ్రద్ధ, దేవాలయాల అభివృద్ధికి చూపాలని కోరారు. దేవాలయాల ఆస్తులను లెక్క తేల్చి, శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. వాటిని దేవాలయాల అభివృద్ధికి ఉపయోగించాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

## అరకు కాఫీ ప్రారంభానికి చర్యలు ..






**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** బెలగాం ఐటిడిఏ పెట్రోల్ బంక్ వద్ద అరకు కాఫీ తిరిగి ప్రారంభించుటకు చర్యలు చేపడుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ మేరకు ప్రాజెక్టు అధికారి కాఫీ దుకాణాన్ని సంబంధిత అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. అరకు కాఫీకి మంచి ప్రాచుర్యం ఉందని, ఇటీవల పార్లమెంటు, శాసన సభలలోను కాఫీ అవుట్ లెట్స్ ప్రారంభించారని ఆయన చెప్పారు. గతంలో పెట్రోల్ బంకు వద్ద అరకు కాఫీ విక్రయాలు జరిగేవని ఇటీవల కాలంలో అనివార్య కారణాల వలన కొన్ని రోజులు మూసి వేయడం జరిగిందని చెప్పారు. దీన్ని తిరిగి ప్రారంభించుటకు, పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలందరికీ అరకు కాఫీ రుచులు అందించుటకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అవసరమగు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధింత అధికారులను ఆయన ఆదేశించారు. అవసరమైతే కాఫీ తయారీలో మంచి శిక్షణ అందించి అరకు కాఫీ ప్రాచుర్యం మరింత పెరిగే విధంగా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఏ మురళీధర్, సహాయ గణాంక అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా క్రికెట్ పోటీలు ప్రారంభించిన జడ్పీ టీసి దీసరి గంగరాజు



**అనంతగిరి పెన్ పవర్ ఏప్రిల్ 5.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన అనంతగిరి జెడ్పీటీ సీ దీసరి గంగరాజు ఈ క్రికెట్ టోర్నమెంటు నేటి నుంచి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందని, ఈ టోర్నమెంట్లో గెలుపొందిన క్రికెట్ టీం జట్టుకు ప్రథమ బహుమతిగా 20వేల నగదు, ద్వితీయ బహుమతిగా 10 వేలు నగదు అందించడం జరుగుతుందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి, అనంతగిరి ఎస్సై ఎం. శ్రీనివాసరావు కార్యక్రమంలో హాజరయ్యి మాట్లాడారు. యువత క్రీడలతోనే ముందుకు రావాలని, క్రీడలతో ఆరోగ్యం మెరుగుపడుతుందని, క్రీడల్లో రాణిస్తే క్రీడ పరంగా ఉద్యోగ అవకాశాలు కూడా అధికంగా ఉన్నాయని, అధికంగా క్రీడల్లో పాల్గొని విద్యార్థులు ముందుకు సాగాలని, యువత అంతా అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ సోమేల రూతు, ఎగువ శోభ సర్పంచ్ కొర్రా సింహాద్రి, అనంతగిరి వైస్ సర్పంచ్ పంగి అర్జున్ జనసేనా మండలాధ్యాక్షుడు చిట్టం మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ట్రేజరి సర్వీస్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ గా నవీన్




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** ఉమ్మడి విజయనగరం జిల్లా ట్రెజరీ డిపార్ట్మెంట్ ఎన్నికలు శనివారం విజయనగరంలో జరిగాయి. ఆంధ్ర ప్రదేశ్ ట్రేజరి సర్వీస్ అసోసియేషన్ (ఏ.పి.టి.ఎస్. ఎ ) జిల్లా ఎన్నికలలో ప్రెసిడెంట్ గా డి.నవీన్ చంద్ , అసోసియేట్ ప్రెసిడెంట్ గా పి.సురేష్ కుమార్, జిల్లా సెక్రటరీ గా శ్రీమతి కె.వి.ఎస్.ఎస్. సిందూర , వైస్ ప్రెసిడెంట్ గా ( డబ్ల్యు) శ్రీ మతి ఎస్.దివ్య భారతి , వైస్ ప్రెసిడెంట్ – %×% గా పి. సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ – %××% వై. కామినాయుడు , వైస్ ప్రెసిడెంట్ – %×××% గా బి.వి.ఎస్.ఎం. నాయుడు , జాయింట్ సెక్రెటరీస్ గా శ్రీ మతి వి.సరస్వతమ్మ, టి. అనిల్ , ఎస్.రంజిత్ కుమార్ , ట్రేజరర్ గా జి.ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యాక్రమానికి ఎలక్షన్ ఆఫీసర్ గా పి.కిరణ్ కుమార్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా ఎస్. భాస్కర్, ఎలక్షన్ అబ్జర్వర్ గా డి.రమణ రెడ్డి వ్యవహరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులు పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెద్దింటి అప్పారావు , జి .నారాయణ , నాయుడు జగన్నాధం, కామ రాజు, సత్యం నాయుడు, ఏ పి ఎన్ జి జి ఒ జిల్లా మరియు టౌన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రీధర్ బాబు, ఆవు సురేష్ , వై.ఆనంద్ కుమార్, ఏ.కనకరాజు కోశాధికారి ఎస్.వి.సుధాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ జి.వి.ఆర్.ఎస్. కిషోర్ కుమార్, ఏపి టి ఎస్ ఏ శ్రీకాకుళం జిల్లా , ఉమ్మడి విశాఖపట్నం జిల్లా , ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లా, విజయనగరం జిల్లా నుండి కార్యక్రమం నకు అధిక సంఖ్య లో ట్రేజరి సిబ్బంది హాజరు అయ్యారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు







**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ ఏప్రిల్ 05:** సీతంపేట గాంధీ హరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తదనంతరం 30 సంవత్సరాలు ఏ బి సి డీ ల వర్గీకరణ కలను నిజం చేసిన ఎంఆర్పిఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ ఫోటోకి పాలాభిషేకం చేసి, అనంతరం కేక్ కటింగ్ చేసి, బాణా సంచాలు కాల్చి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంపంగి శ్రీనివాస్ రావు, సింహాచలం బోర్డు సభ్యులు, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు వివిఆర్ కుమార్ , జనసేన నాయకుడు పెద్దాడ రమణ గారు ,గొట్టివాడ నరసింహారావు ,భోగాల గోవింద్ గారు, జె లక్ష్మీనారాయణ గారు, జె వి వెంకట అప్పారావు . ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులు జామి ప్రభాకర్, గంట్యాడ కనకరాజు, పిల్లి పవన్, ఓదూరు అఖిల్ , సిహెచ్ అప్పలరాజు జోరీగల గణేష్ ,మిరియాల రవికుమార్, పెద్దాడ దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నాగబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు.....



**నాతవరం పెన్ పవర్ (ఏప్రిల్ 05) :** ఇటీవల నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన కొణిదెల నాగబాబును జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర పిఠాపురంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగబాబుకు శు భాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు. త్వరలో నర్సీపట్నం నియోజకవర్గ పర్యటకు రావాలని నాగబాబును ఆహ్వానించారు. దీనిపై నాగబాబు తప్పనిసరిగా త్వరలో నర్సీపట్నంలో పర్యటిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి,జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్,శ్రీ శివశక్తి క్షేత్రం ఆలయ ధర్మకర్త కే ఎస్ ఎన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగజ్జీవనరామ్ 118 వ జయంతి

**వి.ఎమ్.ఆర్డి.ఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 5 :** మహోన్నత నేత, బడుగు బలహీన వర్గాల వ్యక్తి భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగజ్జీవనరామ్ 118 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివా ళులు అర్పించి వి.ఎమ్.ఆర్డి.ఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధానిగా, రక్షణ శాఖ మంత్రిగా వివిధ హోదాలలో దేశానికి 30 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వ కేబినెట్లో ఎనలేని సేవలు అందిం చిన వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ ని, అదేవిధం గా 1971 బంగ్లాదేశ్ – పాకిస్థాన్ యుద్ధ సమ యంలో రక్షణ శాఖ మంత్రిగా, అదే విధంగా భారత దేశంలో ఆహార సంక్షోభం వచ్చి నపుడు చేపట్టిన హరిత విప్లవ సమయంలో వ్యవసా య శాఖ మంత్రిగా సేవలందించిన వ్యక్తిని కొని యాడుతూ ఆయన అడుగు జాడల్లో మన మందరం కలిసి ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన గణాంకాధికారి హరి ప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, కా ర్యనిర్వహక ఇంజినీర్ రామరాజు, డి.ఎఫ్.ఓ సుజాతా శివానీ, పరిపాలనాధికారులు, సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ చలివేంద్రం ఏర్పాటు

- సర్పంచ్ దురియా పుష్పలత







**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 5 :-** చింతపల్లి గ్రామంలో వేసవికాలం రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు దృష్టిలో పెట్టుకొని చింతపల్లి గ్రామపంచాయతీ వారు కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రదేశంలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత చలివేంద్రాన్ని ప్రారంభించారు మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు దాహుతి తీర్చేందుకు గ్రామపంచాయతీ వారు చలివేంద్రం ఏర్పాటు చేసినారు

వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి పేద మధ్యతరగతి ప్రజలు కనీస సేవగా భావించి చల్లని నీటిని అందించేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు వేసవికాలం మొత్తం ఈ సేవలు కొనసాగిస్తామని మండల కేంద్రానికి వచ్చే ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# గంజాయి అక్రమ రవాణా ఢిల్లీకి చెందిన వ్యక్తి అరెస్ట్






● 126 కేజీల గంజాయి పట్టుకున్న దువ్వాడ పోలీస్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 5 :** దువ్వాడ పోలీస్ వారికి రాబడిన నమ్మదగిన సమాచారం మేరకు మరియు ఉన్నత అధికా రుల ఉత్తర్వుల మేరకు ఏప్రిల్ 4 ఉదయం సు మారు 11 గంటల సమయంలో ఏర్పాటు చేయ బడిన గంజాయి బీట్ సిబ్బంది ద్వారా బస్ స్టా ప్ , రైల్వే స్టేషన్ లలో, నిఘా పెట్టగా, పై ముగ్గు రు ముద్దాయిలలో భరత్ సింగ్ తండ్రి హెూషి యార్ సింగ్ అనే వ్యక్తి , కూర్మన్నపాలెం దరి, వి ఎస్ సి ఆర్ టి సి డిపో ఎదురుగా కొన్ని సంచుల లో లగేజ్ తో నిలుచొని ఉండగా, గంజాయి బీ ట్ సిబ్బంది గమనించి అనుమానంతో, అధికా రులకి తెలియపర్చగ, దువ్వాడ పోలీస్ వారు, సిబ్బంది కలసి అతనిని పట్టుకుని అతని వద్ద ఉన్న 06 సంచులను స్వాదిన పర్చుకుని, అతనిని అదుపులోకి తీసుకుని విచారించగ, భరత్ సింగ్ మరియు రాజ్ సింగ్ అనే ఇద్దరు ఢిల్లీ పరిసర ప్రాంతాలలో బట్టల వ్యాపారం చేస్తున్నట్లు , రాజ్ సింగ్ స్నేహితుడు అయిన అమిత కుమార్ సింగ్ ఢిల్లీ నివాసి, విశాఖప ట్నం లో రూమ్ అద్దెకు తీసుకుని ఉంటూ, ఏజె న్సీ ఏరియా లో గంజాయి కొని , ఢిల్లీ కి రవాణా చేస్తున్నట్లు, అతనికి సహకరిస్తే, కమిషన్ ఇస్తా నని చెప్పగా, భరత్ సింగ్ మరియు రాజ్ సింగ్ లు , అమిత తో కలిసి , గత నెల మార్చి లో విశాఖపట్నం నుండి ఢిల్లీ గంజాయి తీసుకెళ్లిన ట్లు, అదే విదంగా, ఏప్రిల్ 2 తేది న, అమిత సింగ్ ఫ్లయిట్ టిక్కెట్స్ బుక్ చేయగా, వారు వచ్చినట్లు, అమిత సింగ్,వారిని , మర్రిపాలెం దరి తను గత సంవత్సర కాలంగా ఉంటున ఇంట్లో ఉంచి, ఏప్రిల్ 4 తేదిన, ఒక ఆటో లో గంజాయి బ్యాగు లను తీసుకుని వచ్చి, కూర్మన్నపాలెం వద్ద ట్రావెల్ బస్ ఎక్కడానికి వచ్చి వేచి ఉండగా, దువ్వాడ పోలీస్ సిబ్బంది, భారత్ సింగ్ ను అరెస్టు చేసి, అతని నుండి 06 ప్లాస్టిక్ బ్యాగు లలో ఉన్న 46 పాక్కెట్ల 126 కేజీల గంజాయిని స్వాదిన పర్చుకుని, రిమాండ్ కి తరలించడమైంది.

## ఘనంగా శ్రీరాములు వారి కల్యాణ రాటవుడుపు మహోత్సవం

● ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం





**గాజువాక పెన్ పవర్ ఏప్రిల్ 05:** జివియంసి 87 వార్డు పరిధి వడ్లపూడి లో ఉన్న శ్రీ సీతా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం పురస్కరించకొని స్వామి వారి రాట ఉడుపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఆదివారం జరగబోయే స్వామి వారి కళ్యాణంలో భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని జేయప్రదం చేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వంగర నుండి విశాఖకు బస్ సౌకర్యం కల్పించండి

ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

**పెన్ పవర్,వంగర,ఏప్రిల్ 5:** వంగర మండలంలోని గడిచిన సంవత్సరం నుండి బంగారువలస నుండి వైజాగ్ వెళ్ళుటకు బస్సు సర్వీస్ లేక ప్రయాణికులకు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.ఇదివరకు బంగారువలస నుండి వైజాగ్ వెళుటకు బంగారువలస గ్రామం వద్ద ఉదయం నాలుగున్నర గంటలకు బస్సు, ఫస్ట్ బస్సు సర్వీస్ ఉండడంతో విశాఖపట్నం నగరానికి వివిధ పనుల పై వెళ్లే ప్రయాణికులకు బస్సు సౌకర్యం ఎంతగోనో ఉపయోగపడేదని,అలానే పనులు ముగించుకొని అదేరోజు తమ తమ ఇండ్లకు చేరుకోవడానికితిరుగు ప్రయాణంలో వైజాగ్ నుండి బంగారువలస వరకు బస్ సర్వీస్ ఉండటంతో ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉండేదని, ఈ మధ్యకాలంలో పండగల సమయంలో 15 రోజులు వైజాగ్ బస్ సర్వీస్ పునరుద్ధరించి,మరల బస్సు సర్వీస్ ని ఆపివేయడంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు. అత్యవసర సమయంలో వైద్య, ఆరోగ్య, విద్య, మరియు కూలీలు పనిమీద వెళ్లే ప్రయాణికులకు వైజాగ్ చేరుకోవాలంటే నానా ఇబ్బందులు తప్పడంలేదని మండల ప్రజలు వాపోతున్నారు .ఇప్పటికైనా బంగారు వలస నుండి విశాఖపట్నం వెళ్లే బస్సును పునరుద్ధరించి ప్రజల యొక్క సమస్యకు పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను, ప్రజా ప్రతినిధులను మండల ప్రజలు కోరుతున్నారు.

## బాబు జగ్జీవన్ రామ్118 జయంతి వేడుకలు

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 5 :** బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించు కొని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బా గ్చి,తమ కార్యాలయం నందు బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి స్మరిం చుకోవడం జరిగినది ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ గారు బాబు జగ్జీవన్ రామ్ ని స్మరిం చుకుంటూ జగ్జీవన్ రామ్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ,గొప్ప సంఘసంస్కర్త, మానవ తావాది, ఆదర్శప్రాయుడు, భారత దేశంలో ప్రి యమైన నాయకుడు. 1971 భారత పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రి గా సమర్థవం తంగా పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత దేశానికి చేసిన గొప్ప సేవలను కొనియాడారు. బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చా రు , భారత పార్లమెంట్ లో 40 ఏళ్ల పాటు వివి ధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారత ఉప ప్రధాని గా కూడా వ్యవహరించారు.

ఒక సామాన్య పేద దళిత కుటుంబంలో జన్మిం చి, అంచెలంచెలుగా అత్యున్నత స్థానానికి చేరుకున్న బాబు జగ్జీవన్ రామ్ రాజనీతిజ్ఞుడు, పరిపాలన దక్షుడు పేరొందినారు. ప్రజల చేత ఆప్యాయంగా బాబూజీ అని పిలిపించుకున్నార ని, అంతేకాకుండా వ్యవసాయ మంత్రిగా ఆయ న హరిత విప్లవం మరియు భారత వ్యవసాయ రంగం ఆధునీకరణకు ఎంతో కృషి చేశారనీ సీపీ తెలిపారు.



ఈ కార్యక్రమంలో సి.పి.తో పాటుగా డి.సి.పి (అడ్మిన్) కృష్ణ కాంత్ పటేల్ ఎ.డి.సి.పి(అడ్మిన్), డా.వి.బి.రాజ్ కమల్ , ఏ.సి.పి (ఏ.ఆర్), ఆర్.ఐ లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొ న్నారు.

## బాబు జగజ్జీవనరామ్ చిత్రపటం కి పూలమాలలు

● చింతపల్లి ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు



**చింతపల్లి పెన్ పవర్, ఏప్రిల్ 5 :** చింతపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కార్యాలయంలో చిత్రపటం పూలమాల వేసిన చింతపల్లి ఎంపీడీవో యుఎస్ వి శ్రీనివాసరావు

మహోన్నత నేత, బడుగు బలహీన వర్గాల వ్యక్తి భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగజ్జీవనరామ్ 118 వ జయంతి నివా ళులు అర్పించి , భారత దేశ ఉప ప్రధానిగా, రక్షణ శాఖ మంత్రిగా వివిధ హెూదాలలో దేశానికి 30 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వ కేబినెట్లో ఎనలేని సేవలు అందిం చిన వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ ని, కొని ఆడారు ఆయన అడుగు జాడల్లో మన మందరం కలిసి ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ ఎన్టీ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు

## యువతిపై దాడి కేసు మిస్టరీని చేధిస్తాం





● ప్రత్యేకంగా ఐదు టీంలను నియమించాం
● సంఘటన జరిగిన వెంటనే నేర స్థలంను సంద ర్శించిన జిల్లా ఎస్పీ
● డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్స్ తో నేర స్థలం నుండి ఆధారాలు సేకరించిన పోలీసు బృందం
● విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 5 :** గరివిడి మండలం శివరాం గ్రామంలో యువతిపై ఏప్రిల్ 5న జరిగిన దాడి కేసు మిస్టరీని త్వరలో చేధిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపా రు. దాడి జరిగినట్లుగా సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, చీపురుపల్లి డీఎస్పీ, ఇతర పోలీసు అధికారు లు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ శివరాం గ్రామంలో ని నేర స్థలంకు చేరుకొని, సాంకేతిక ఆధారాలు సేకరించామన్నా రు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ మాట్లాడుతూ - గరివిడి మండలం శివ రాం గ్రామంలో కొంద్రు అఖిల (18 సం.లు) అనే యువతి ఏప్రిల్ 5న ఇంటిలో వంట పాత్రలు తో ముతుండగా, ఆమెపై గుర్తు తెలియని వ్యక్తి కత్తి తో దాడికి పాల్పడి, గాయపర్చారన్నారు. వెంట నే, గాయపడిన యువతిని వెంటనే చీపురుపల్లి ఆసుపత్రికి, అక్కడ నుండి మెరుగైన చికిత్స కొర కు విజయనగరం తిరుమల మెడికవర్ ఆసుప త్రికి తరలించామన్నారు. ఈ కేసు మిస్టరీని చేధించేందుకు ప్రత్యేకంగా ఐదు బృందాలను ఏ ర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. నేర స్థలంను ఇప్పటికే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సందర్శించాయన్నారు. నేర స్థలం నుండి కొన్ని సాంకేతిక ఆధారాలను సేకరించామన్నారు. త్వ రలో కేసు మిస్టరీని ఛేదించి, నిందితులను అరెస్టు చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తోపాటు చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు,రాజాం సిఐ కే.అశోక్ కుమార్, రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## 7న మండలంలో ఉప ముఖ్యమంత్రి పర్యటన..

● ఐటీడీఏ పీవో అభిషేక్ గౌడ్..





**డుంబ్రిగుడ ,పెన్ పవర్,ఏప్రిల్ 5:-** ఈనెల 7న సోమవారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా సభ ప్రాంగణానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 7న సోమవారం అరకు లోయలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన ఉందన్నారు. అనంతరం డుంబ్రిగూడ మండలంలో ఉప ముఖ్యమంత్రి పర్యటిస్తారు అన్నారు. మండల వ్యాప్తంగా 120 బీట్ రోడ్లు మంజూరయ్యాయని ప్రధానంగా చాపరాయి నుంచి పెదపాడు గ్రామానికి బీటీ రోడ్డు మంజూర అయిందని బీటి రోడ్డు శంకుస్థాపన ఉప ముఖ్యమంత్రి చేస్తారని చెప్పారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రసంగ సభ కార్యక్రమం ఉంటుందని ప్రసంగ సభ ప్రాంగణానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ జగజీవన్ రామ్ జయంతి వేడుకలు






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఏప్రిల్ 5:** డా,, బాబు జగజ్జివన్ రామ్ 118వ జయంతి సందర్భంగా బీచ్ రోడ్డులో గల ఆయన విగ్రహం నకు టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు బుడుమూరు గోవింద్.తూర్పు నియోజకవర్గ జయంతి ఉత్సవ కమిటీ మెంబెర్, మరియు టీడీపీ 12,వార్డు అధ్యక్షులు, గాడి సత్యం, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అననంతరం టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకలో జిల్లాపార్టీ అధ్యక్షులు గండి బాబ్జి. డాక్టర్ జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా పరిషత్ సమావేశమందిరం కార్యక్రమంలోఅప్పారావు , పట్టా నూకరారాజు. అప్పారావు దనాల ఈశ్వరరావు,పార్టీ నాయకులు పాల్గొన్నారు,

## దుర్గ కాలనీలో ఘనంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**పెన్ పవర్, పాయకరావుపేట న్యూస్: ఏప్రిల్ 5** రాజకీయ దురంధరుడు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, స్వతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని, స్వర్గీయ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా దుర్గా కాలనీ బాబు జగజ్జీవన్ రామ్ కమిటీ ఆధ్వర్యంలో 20 వార్డు మెంబర్ తుమ్మలపల్లి సతీష్ ఎంఆర్పిఎస్ నాయకులు తుమ్మలపల్లి పండు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ముఖ్యఅతిథిగా గ్రామ ఉపసర్పంచ్ జగతా భవాని శ్రీను ఆయన బృందం విచ్చేసి మాదిగ కుల పెద్దలు తుమ్మలపల్లి లక్ష్మణరావు తుమ్మలపెల్లి తాతబ్బాయి ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తద్వారా సుమారు 100 మంది విద్యార్థులకు పరీక్ష ప్లాంకులు పెన్నులు పుస్తకాలు పెన్సిల్లు వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ జగతా భవాని శ్రీను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే పేదరికం ని జయించగలమని చదువుకున్నారు కనుక ఒకరు దేశానికి రాజ్యాంగాన్ని రచించారు మరొకరు దాని అమలుకు కృషి చేశారని అంబేద్కర్,బాబు జగజ్జీవన్ రామ్ కోసం తెలియజేశారు. అదేవిధంగా టిఎల్ఆర్ సేవాసమితి అధ్యక్షులు తుమ్మలపల్లి కుమార్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ఎంతో కృషిచేసిన బాబు జగజ్జీవన్ రావు భారతరత్న ఇవ్వాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి సురేష్, గణేష్,ఏడిద సునీంద్ర శీలి దుర్గబాబు, చలికే రాజేష్, బత్తిన వినయ్, తుమ్మలపల్లి శివాజీ, గంపల శివ, సలికే దుర్గ బాబు,



# రంజిత్ ఓఫీర్ జన్మదిన వేడుక.



**గుమ్మలక్ష్మీపురం 05, ఏప్రిల్ పెన్ పవర్ :**ఇండియా ప్రజా బందు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ స్వామి దాస్ అద్దంకి రంజిత్ ఓఫీర్ జన్మదినం సందర్భంగా శనివారం గుమ్మ లక్ష్మీ పురం మండల కేంద్రంలో అరకు పార్లమెంట్ (2024) ఇండియా ప్రజా బందు పార్టీ అభ్యర్థి వూయక.నిరీక్షణ కుమార్ సమక్షంలో కేక్ కట్ చేసి.. భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు అందజేశారు. అందరు సామాజికంగా, మానసికంగా, ఆరోగ్యం గా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మల్లేష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్,ఎంపిటిసిలతో జెడ్పీ ఛైర్పర్సన్ సమావేశం

- ప్రజలకు అందుబాటులో ఉండాలి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 05.**మండలంలో గల గ్రామ పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలతో జెడ్పీ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల పరిధిలో గల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, ప్రజా సమస్యల పట్ల సర్పంచులు ఎంపీటీసీలు గ్రీవెన్స్ ద్వారా సమస్య పరిష్కారానికి దృష్టి పెట్టాలన్నారు. ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తూ అందుబాటులో ఉండాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పంచాయతీ పరిధిలో జరిగే ప్రతి కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రతి కార్యక్రమంలో ఎంపిటిసిలకు, సర్పంచులకు భాగస్వాములు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశిస్తానని తెలియజేశారు. పార్టీ కార్యక్రమాలలో కార్యకర్తలకు భాగస్వాములు చేయాలని, కార్యకర్తలకు అండగా నిలవాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ విషయంలో సర్పంచ్లు, ఎంపీటీసీలు ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు సిరగం భాగ్యవతి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, అరకు నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గల్లెల అర్జున్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎం రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 05 పెన్ పవర్ :**ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, దళిత తొలి ఉప ప్రధాని సమసమాజ స్థాపనకై కృషి చేసిన కృషివాలుడు డా. బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడుకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అలాగే కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి జి సి సి సంస్థలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి.



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 5:**,మాజీ ఉప ప్రధాని డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని గిరిజన సహకార సంస్థ చింతపల్లి డివిజనల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి సంఘసంస్కర్తలు నేటి రోజుల్లో చూడడం కరువు అవుతుందన్నారు. ప్రస్తుతం దేశానికి, బడుగు ,బలహీన ప్రజలకు ఏ రకంగా మేలు చేద్దామని ఏ ఒక్క నాయకుడు ఆలోచించడం లేదని అన్నారు. స్వార్థపూరిత రాజకీయాలు మనిషిఎంతకాలం బ్రతికామన్నది కాదు గాని, ఎలా బ్రతకాం, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నామా లేదా అనేది మహనీయుల ఆలోచనని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. అటువంటి వ్యక్తుల్లో సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ ఒకరని, అటువంటి మహనీయుని జయంతిని జరుపుకోవడం ఆనందదాయకమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎం ఎల్ ఎస్ ఇంచార్జ్ యం.వి.రమణమూర్తి,కాఫీ గోడౌన్ ఇచ్చార్చ్ శెట్టి చిన్నబ్బాయి, ఎం .మూర్తి, ఇస్మాయిల్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమాజమే దేవాలయం - ప్రజలే నా దేవుళ్ళు"

- ఎన్టీఆర్ జన్మదినోత్సవాన్ని " తెలుగు జాతి ఆత్మ గౌరవం దినోత్సవం" దినముగా నిర్వహించాలి
- భావితరాలకు ఎన్టీఆర్ ని ఒక స్ఫూర్తిగా చేయగలరని
- ముఖ్యమంత్రి చంద్రబాబు కు తెలుగు శక్తి విజ్ఞప్తి
- శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ కు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వినతి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** "సమాజమే దేవాలయం – ప్రజలే నా దేవుళ్ళు" అని నినదించి, అట్టడుగు, బడుగు బలహీన వర్గాల ప్రజలు సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేసి, స్వచ్ఛమైన, సమర్థ వంతమైన పాలనతో తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచం నలుమూలలా వ్యాప్తి చేసిన మహానుభావుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డా? నందమూరి తారక రామారావు అని శనివారం ఉదయం తణుకు శాసనసభ్యు లు ఆరిమిల్లి రాధాకృష్ణ ను కలిసి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వినతి పత్రం సమర్పించారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవం దినోత్సవం పై చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని శాసనసభ్యు లు ఆరిమిల్లి రాధాకృష్ణ ను ఈ సందర్భంగా రామ్ కోరారు. ఇప్పటికే గిడుగు వెంకట రామ మూర్తి, పింగళి వెంకయ్య, అల్లూరి సీతారామరా జు, పొట్టి శ్రీరాములు, గౌతు లచ్చన్న తదితరు లు కు ప్రభుత్వ కార్యక్రమంగా చేస్తున్నారని బి.వి.రామ్ తెలిపారు.శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ స్పందిస్తూ తప్పకుండా ఈ విషయా న్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు అనంతరం బి.వి.రామ్ శాలువాతో సత్కరించారు. అనంత రం మీడియాతో రామ్ మాట్లాడుతూతెలుగువా రిని మద్రాసీలుగానో, దక్షిణాదివారిగానో వ్యవ హరిస్తూ, అప్పటి కేంద్ర పాలకులు ప్రజాభిప్రయా నికి విరుద్ధంగా ఇస్టానుసారంగా వ్యవస్థను అస్త వ్యస్తం చేసిన సందర్భంలో తెలుగు ప్రజలను చైతన్యపరిచి, తెలుగుదేశం పార్టీ స్థాపించి, కేవలం 9 నెలల వ్యవధిలోనే అఖండ విజయం సాధించి, తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసి, ప్రజారంజకమైన పాలన అందించి, ప్రజలు ముఖ్యమంత్రిగానే కాకుండా, భారతదేశ రాజకీయ యవనికపై ఏక పార్టీ పెత్తనానికి చెల్లుచీటు పాడి ప్రాంతీయ శక్తులతో సంకీర్ణ రాజకీయ వ్యవస్థకు నాంది పలికి "నేషనల్ ఫ్రంట్" స్థాపనతో దేశరాజకీయ దిశానిర్దేశాన్ని మార్చి, చరిత్రలో నిలిచిపోయిన మహానుభా వుడు స్వర్గీయ డా? ఎన్టీఆర్ గారేనన్న విష యం సవినయంగా మనవి చేసుకుంటున్నాను. తెలుగజాతికి, తెలుగు భాష, సంస్కృతులు అభివృద్ధికి పెద్దపీటవేస్తూ ప్రత్యేక తెలుగు విశ్వవిద్యాలయం, పద్మావతి మహిళా విశ్వవి ద్యాలయాలు ఏర్పాటుతోబాటు, హైదరాబాద్ లోని ట్యాంక్బండ్ పై తెలుగు జాతికి గర్వకార ణమైన ఎందరో మహానుభావుల విగ్రహాలు స్థాపన, హుస్సేన్ సాగర్ లో అతి పెద్ద బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేసి, బుద్ధిపూర్ణిమ ప్రోజెక్టుల తో పాటు "తెలుగ గ్రామీణ క్రాంతిపథం" వంటి అనేక సంక్షేమ పథకాలకు తెలుగుపేర్లు వాడకం, అధికార భాషగా తెలుగు వినియోగానికి అత్యం త ప్రాచుర్యాన్ని కల్పించడం, మండల వ్యవస్థ ను ప్రవేశపెట్టి, సామాన్యుని ముంగిటకు ప్రభు త్వ సేవలను తీసుకొచ్చిన మహానుభావు డు డా? స్వర్గీయ ఎన్టీఆర్ అని అన్నారు.అటువంటి మహా వ్యక్తి జన్మదినమైన మే 28వ తేదీ తెలుగు ప్రజలు అందరూ గుర్తించుకొనే విధముగా "తెలుగుజాతి ఆత్మగౌరవం దినోత్సవం" గా జరుపుకోవటం ద్వారా ఆ మహానుభావునికి నిజమైన నివాళిగా అని తెలియజేసుకుంటు న్నాను. ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించడం వలన ఆరోజు అన్ని ప్రభుత్వ శాఖలు, కార్యాల యాలలో ఉద్యోగులు అందరూ ఆ మహాను భావుని స్మరించుకుంటూ, ఒక వేడుకగా నిర్వ హించుకొనే అవకాశం కలుగుతుంది. ఆయన జీవిత విశేషాలు, సామాన్య ప్రజల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి పాలనా పరమైన సంస్కర ణలు, ప్రజలను ప్రభావితం చేసే వ్యక్తిగత క్రమ శిక్షణా అలవాట్లతో పాటు, తెలుగు చలనచిత్ర రంగంలో జనరంజకమైన అనేక జానపద, పౌరా ణిక, సాంఘిక చిత్రాలతో విశిష్టమైన పాత్రలు పోషించిన నటుడుగా, దర్శకుడుగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా, తెలుగుజాతి ఖ్యాతిని ఖండ, ఖండాంతరాలకు వ్యాపింపజేసిన గొప్ప వ్యక్తికి మహానివాళిగా భావించవచ్చు అని అన్నారు. ఎన్టీఆర్ మధుర స్మృతులు అందరూ గుర్తించుకొనే విధముగా వివిధ సాంస్కృతిక అంశాలతో సదస్సులు తదితర కార్యక్రమాల నిర్వహణకు వీలు కలుగుతుంది, ఎప్పుడూ పరిపాలన విధుల్లో తలమానుకలయ్యే అధికా రులు, ఉద్యోగులు కూడా ఆ మహానుభావునికి నివాళి అర్పించే విధంగా అవకాశం కలుగుతుం ది. అలాగే భావితరాలకు ఎన్టీఆర్ ని ఒక స్ఫూ ర్తిగా చేయగలరని ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను.

విలేకరులు సమావేశంలో బలుసు శ్రీనివాస్, వై. ఆర్.వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం






ప్రతి పోలీసు కుటుంబానికి మెడికల్ భద్రత అవసరం

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 5 :**కమిషనరేట్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ పై నిర్వ హించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి,సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ మొ దటి ప్రాధాన్యం ఇచ్చే నగర పోలీసు కమీషనర్ గారు నగర పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య బీమా పొందేలా చర్యలు తీసుకుంటూ శనివారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్, టెంపుల్ ఆఫ్ లెర్నింగ్ నందు హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ పై పోలీసు సిబ్బంది తో పాటుగా పలు హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలతో సమావేశం నిర్వహించారు సి.పి మాట్లాడుతూ ప్రతి పోలీసు కుటుంబానికి మెడికల్ భద్రత అవసరం, విశాఖ పోలీసు యూనిట్ , దేశంలో, రాష్ట్రంలో పూర్తి హెల్త్ ఇన్సూరెన్స్ కలిగిన మొదటి యూనిట్ గా నిలవాలి, నా ఉద్దేశం ఈ నెల ఏప్రిల్ 30 లోగా 100% హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకోవాలి, 24/7 పోలీస్ ఇన్సూరెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుంది, ఈ సెల్ ద్వారా ఆసుపత్రికి వెళ్లినప్పుడు పేషెంట్ ను మీరు చూసుకుంటే సరిపోతుంది, ఇన్సూరెన్స్ క్లెయిమ్ సదరు పోలీస్ ఇన్సూరెన్స్ సెల్ చూసు కుంటుందని తెలిపారు, ఆకస్మికంగా ఆరోగ్యం పాడైతే, సదరు ఇన్సూరెన్స్ గొడుగులా కాపా డుతుంది.మీకు నచ్చినటువంటి ఇన్సూరెన్స్ తీసుకోవచ్చు , అవసరం మేరకు నగర పోలీసు శాఖ వెల్ఫేర్ ఫండ్ నుండి కూడా తగు నగదు విడుదల చేసేందుకు మేము సంసిద్ధంగా ఉన్నా మని, మీ కుటుంబ సభ్యులతో చర్చల అనం తరం మీకు ఉపయోగపడే ప్లాన్ తీసుకోమని తెలిపారు. అనంతరం పలు పలు హెల్త్ ఇన్సూ రెన్స్ కంపెనీలు పోలీసు సిబ్బందికి సరిపడే పలు పాలసీ వివరాలను క్షుణ్ణంగా వివరించి, సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు.

సి.పి తమ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ హెల్త్ ఇన్సూరెన్స్ ఏర్పాటుకు పాటుపడడం పట్ల సిబ్బందితో పాటూ వారి కుటుంబ సభ్యులు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్

విజయనగరం జిల్లా ఎ.ఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 5.** :విజయనగరం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో దళిత వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని జిల్లా పోలీసు కార్యాలయం లో ఏప్రి ల్ 5న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరా వు ముఖ్య అతిథిగా హాజరై, డా బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ – అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయు డు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. బాబ జగజ్జీవన్ రామ్ ఏప్రిల్ 05, 1908 సం౹౹లో బీహార్ రాష్ట్రంలోని, భోజ్పూర్ జిల్లాలోని చంద్వా అనే గ్రామంలో జన్మించారన్నారు. దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ముఖ్యంగా హరిత విప్లవం విజయవంతం కావడంలో ముఖ్యపాత్ర పోషించి దేశాభివృద్ధికి కృషి చేశారన్నారు. కమ్యునికేషన్, రవాణా, రైల్వే, రక్షణ, వ్యవసాయ మంత్రిగా వివిధ శాఖ లలో కేంద్ర మంత్రిగావ్యవహరించారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకువ చ్చారని, భారతదేశ చరిత్రలో ఎక్కువ కాలం (28 సం౹౹లు) కేంద్రమంత్రిగా పని చేసి, ఉత్తమ పార్లమెంటేరియన్గా చరిత్ర సృష్టించారన్నారు. ఆనాటి కాలంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న దళితుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డా౹౹ బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. చిన్నతనం నుండి తనకు ఎదురైన అంటరానితనం, కుల వివక్ష, సామాజిక అసమానతలపై నిరసన గళం వినిపించారన్నారు.బాబ జగ్జీవన్ రామ్ సామా జిక న్యాయం కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ, అణగారిన వర్గాల్లో సమానత్వం కోసం ఉద్యమించారన్నారు. అక్టోబరు 19, 1935లో దళితుల ఓటు హక్కు కోసం హమ్మండ్ కమీషన్ ముందు వాదనలు వినిపించారని, రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా సేవలందించారని, 197 7-79లో జనతా పార్టీ ప్రభుత్వంలో ఉపప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. స్వ తంత్ర భారత దేశంలో జరిగే తొలి ఎన్నికలు 1952-86 వరకు పార్లమెంటు సభ్యుడిగా ఉన్నారన్నారు. డా౹౹ బాబూ జగజ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలు దేశవ్యాప్తంగా ప్రజలు, నేతలు స్మరించుకొంటున్నారని జిల్లా ఎఆర్ అదనవు ఎస్పీ జి.నాగేశ్వరరావు అన్నారు.అనంతరం, బాబూ జగ్జీవన్మ్ చిత్ర పటానికి ఎ.ఆర్ ఆర్ఎ స్ఐలు గోపాల నాయుడు, రమేష్ కుమార్, శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐలు వరప్రసాద్, మహే ష్, ఎవిఎస్ఎన్ పాత్రుడు, ఇతర పోలీసు అధికా రులు మరియు సిబ్బంది పాల్గొని, బాబూ జగజ్జీ వన్ రామ్ చిత్ర పటానికి పూలను సమసర్పించి నివాళులు అర్పించారు.






## ముగిసిన శ్రీరామనవమి అన్న సమారాధన బియ్యం పంపిణీ

- సీతారాముల కళ్యాణ
- అన్నసమారాధనకు శ్రీరాములు దేవుడు చాటబుల్ ట్రస్ట్ 65 బియ్యం బస్తాలు వితరణ
- ట్రస్ట్ అధినేత కాకి గంగరాజు





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్ విశాఖపట్నం ఏప్రిల్ 5:**ఆరిలోవ గాంధీ నగర్ చెందిన శ్రీరాముల దేవుడు చారిటబుల్ ట్రస్ట్ చేసిన ప్రకటన మేరకు ట్రస్ట్ అధినేత కాకి గంగరాజు (క్యాటరింగ్ రాజు ) శ్రీరామనవమి వేడుకల అన్నప్రసాదానికి 9 నుంచి 13 వ వార్డు వరకు సీతారామ కళ్యాణం లో అన్నదానాన్ని నిర్వహించే వారికి నాలుగు బియ్యం బస్తాలు చొప్పున ఇస్తామని తెలిపిన విషయం విదితమే. ఈ మేరకు శనివారం 13 వార్డు పరిధిలో ఆరిలోవ దుర్గాబజార్ రామాలాయానికి 8 బియ్యం బస్తాలు, ఆరిలోవ చివరి బస్టాపు వద్దనున్న టెంపుల్ కాంప్లెక్స్ కు నాలుగు బస్తాలు,11 వార్డు శ్రీకాంత్ నగర్ ఆంజనేయ స్వామి ఆలయం కు నాలుగు బస్తాలు, పార్వతి నగర్ రామాలయం కు 4 బస్తాలు,శ్రీహరి నగర్ వేణుగోపాల స్వామి ఆలయానికి 4 బ్యాగ్ లు ఇవ్వడం జరిగింది.ఐదు వార్డుల పరిధిలోని కొన్ని ఆలయాలకు నాలుగు బియ్యం బస్తాలు చొప్పున అందజేయడం జరిగింది . తొమ్మిదో వార్డు పరిధిలోని హనుమంతువాక భక్తతుకారం రామాలయం,అదే వార్డులోని పెద్దగదిలి సింహగిరి కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయం,పదో వార్డ్ లోని ఇందిరానగర్ రామాలయం, 12వ వార్డు పరిధిలోని పెద్దగదిలి ఈశ్వరి దేవినగర్ ఆంజనేయస్వామి ఆలయం, అదే వార్డు లోని పెద్దగదిలి అన్నపూర్ణేశ్వరి శివాలయం, 11వ వార్డు పరిధిలోని చిన్నగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయం,13 వ వార్డు పరిధిలోని చిన్నగదిలి శ్రీ లలితా దేవి ఆలయం 4 బియ్యం బస్తాలు చొప్పున ఆలయ నిర్వాహకులకు స్వయంగా ట్రస్ట్ అధినేత కాకి గంగరాజు తీసుకొని వెళ్లి ఆలయాలవద్ద అందజేయడమైనది.

# గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి..

- కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వై .మన్మధరావు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా కన్వీనర్ బి వి రమణ డిమాండ్



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్-5,** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు కు ఉద్యోగ భద్రత కల్పించాలని సి. ఐ. టి. యు.నాయకులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది డిమాండ్ చేశారు శనివారం కురుపాం లో నిర్వహించిన ఫీల్డ్ అసిస్టెంట్ల సదస్సులో వారు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా గ్రామీణ పేదలకు ఎంతో సేవలు అందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు నేటికీ ఉద్యోగ భద్రత కల్పించకపోవడం విచారకరమని అన్నారు... అతితక్కువ వేతనముతో ఫీల్డ్ అసిస్టెంట్లు జీవనం సాగిస్తున్నారని,రోజురోజుకు ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ల పై పని భారాన్ని మోపుతుందని విమర్శించారు! ఇటీవల రాజకీయ వేధింపులు పెరిగాయని, రాజకీయ కారణాలతో ఎనిమిది మంది ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లాలో తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు.. ఫీల్డ్ అసిస్టెంట్ల వ్యవస్థని కించపరిచేలా అధికార పార్టీ నాయకులు, కొంతమంది అధికారులు నిందించడం కూడా సరైనది కాదని అన్నారు,గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అత్యంత ముఖ్యమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేనియెడల ఫీల్డ్ అసిస్టెంట్ లను ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు ముండంగి హరినాథ్, ఉపాధ్యక్షులు కొండ గౌరి శంకరరావు ప్రసాద రావు,నాయకులు రామారావు,సింహాచలం, మోహన్ దాస్, ఆదినారాయణ, గంగ, రవణమ్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు..గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మ వలస మండలాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు



**గాజువాక పెన్ పవర్, ఏప్రిల్ 05**

పెదగంట్యాడ జంక్షన్ వద్ద డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం 117 జయంతి కార్యక్రమం ముఖ్య కార్యక్రమానికి అతిథులుగా గాజువాక మాజీ శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి , చింతలపూడి వెంకట రామయ్య , 75వ వార్డు కార్పొరేటర్ పులి ఝాన్సీ లక్ష్మీబాయి ,గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి విచ్చేసి బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలు వేసిన ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఒక మారుమూల గ్రామంలో దళిత కులంలో జన్మించి అంచలంచలుగా విద్యాభ్యాసించి ఆయన ఎమ్మెల్యేగా, ఎంపీగా, బీహార్ రాష్ట్రంలో అనేక కష్టాల పడి ఒడిదలుకులు అనుభవించు ఆయన పార్లమెంట్ స్థాయికి ఎదిగాడంటే గర్వించదగ్గ విషయం ఆయన కాంగ్రెస్ పార్టీ హయంలో ఏడు క్యాబినెట్ మంత్రి పదవులు చేపట్టి ఆ పదవులకే వర్ణి తెచ్చిన మహా నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అమలుపచ్చి దాన్ని పార్లమెంట్లో పొందుపరచడానికి బాబు జగ్జీవన్ రామ్ పార్లమెంటు సభ్యుడుగా దాన్ని ఆమోదింప చేసి ఈ దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఆ రిజర్వేషన్లు కొనసాగే విధంగా ప్రతి ఒక్కరికి అందే విధంగా అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ రిజర్వేషన్ కల్పించారు ఆ యొక్క రిజర్వేషన్ ఈరోజు వరకు కూడా కొనసాగాలని కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కొనసాగే విధంగా కృషి చేయాలని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ దళిత వర్గాలకు నిమ్మ జాతి వర్గాలకు రెండు కళ్ళు లాంటి వారిని వారి ఆశయాలను నెరవేర్చే విధంగా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు గంట్యాడ గురుమూర్తి, మారేడుపూడి పరదేశి, గంట్యాడ గోవిందరాజు, పల్లా చిన్న తల్లి, కొయ్య భారతి, గొందేసి మహేశ్వర్ రెడ్డి, ధర్మల శ్రీనివాస్ రెడ్డి, మంత్రి శంకర్ నారాయణ , మలకలపల్లి వెంకటేష్ , గంట్యాడ పైడికొండ అండి బోయిన అప్పారావు, డాక్టర్ రాజారావు , కాకినాడ పెంటారావు, కనితి శివ , ఎలబెల్లి గోవిందరాజు, పెద్ద రమణ, అనిపెద్ది వెంకటరమణ, టేకటి చిన్న పెంటయ్య, గొందేసి వెంకటరమణారెడ్డి , బొడ్డు గోవింద్ , చిత్రాల వెంకటరమణ , గేదల మధుసూదన్, పెదపూడి జగదీష్, పల్లపెంటరావు, వంగలపూడి శ్రీను, సుమన్, ములకలపల్లి అశోక్, గంట్యాడ కుమార్, గంట్యాడ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## 7వ తేదీన ఎం.ఎస్ .ఎం .ఇ మంత్రి కొండపల్లి రాక..

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 5 :**

రాష్ట్ర చిన్న సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్ ఆర్ ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సోమవారం జిల్లాకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ ఏ .శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మంత్రి సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షిస్తారని చెప్పారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ను శనివారం నిర్వహించి సమావేశానికి అవసరమగు ఏర్పాట్లు చేయాలని, సంబంధిత పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

# వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ

**గాజువాక: పెన్ పవర్, ఏప్రిల్ 05:** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీలో గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ప్రతి వారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ బిసెట్టీ గణేష్, ధనలక్ష్మి వారి ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటే స్వామివారిని ఏడు వారాలు దీక్షపుని స్వామి వారిని నిష్టగా పూజలు చేసే దీక్ష విరమించుకొని మనసులో కోరికలు ఏమైతే ఉన్నవా స్వామి వారికి చెప్పుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయ అర్చకులు తాతాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది. రేపు శ్రీరామనవమి సందర్భంగా రాముల వారి కళ్యాణం అత్యంత వైభవముగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు ప్రతివారు లాభాల దుర్గాప్రసాద్ భవాని వారి బృందం భక్తి గీతాలాపన జరిగినది. ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, ఓల్లెటీ నూకరాజు,కె. జానకి, శరగడం సావిత్రమ్మ, నాగమణి,హిమజ, బొబ్బిలి స్వాతి, మీనా, పండూరి సత్యవతి, పైడమ్మ, రమ, గౌరీ, కళా, బుజ్జిఅరుణ,ఈశ్వరమ్మ, మంగమ్మ, పద్మ,లక్ష్మి, గవర లక్ష్మి, కుమారి,భవాని, చిట్టెమ్మ, సంతు తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవంగా శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవములు





## ఏప్రిల్ 7 నుంచి 13వ వరకు సింహాచలంలో పలు కార్యక్రమాల వివరాలు



**సింహాచలం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** విశాఖపట్నం జిల్లా శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో ఏప్రిల్ ఏడు నుంచి 13వ తేదీ వరకు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవములు అత్యంత్య వైభవముగా జరుగును. సదదు కళ్యాణ మహోత్సవములు సందర్భముగా ఈ క్రింది. విధముగా శ్రీ స్వామివారి దేవాలయంలో కార్యక్రములు జరుగుతాయని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కె. సుబ్బారావు తెలిపారు.

ఏప్రిల్ ఏడో తారీఖు సోమవారం రాత్రి గం.7.00ల నుండి విస్యక్షేన ఆరాధనం, పుణ్యహవాచనము, సుత్విగరణము ఉత్సవాంగీకారము, మృత్వం గ్రహణము, అండురార్పణములో శ్రీ స్వామివారి కళ్యాణోత్సవములు ప్రారంభమగును. అదే రోజు రాత్రి గం.7.00ల తదుపరి శ్రీ స్వామి దర్శనములు భక్తులకు లభించవు.

ఏప్రిల్ 8 తేదీ మంగళవారం మధ్యాహ్నం గం.2.30 నుండి శ్రీ స్వామివారి దర్శనములు నిలుపుదల చేసి, గం.3.00 ని.లకు కొట్నాల ఉత్సవము, సాయంత్రం 4.00 గంటల నుండి 6.30 గంటల వరకు ఆరాధన, విశేష హోమములు గ్రామ వినిహరణం, ధ్వజారోహణం కార్యక్రమములు జరుగును. రాత్రి 6.30 నిమిషముల నుండి 7.30 నిమిషముల వరకు ఎదురు సన్నాహోత్సవము, బంగారు తోలిక్కినియాన్ పై తిరువీధి సేవ ముత్యాల పల్లకిలో అమ్మవార్ల సేవ, రాత్రి సుమారుగా గం.7.30 నిమిషముల నుండి గం.8.00ల వరకు రథంపై శ్రీ స్వామివారి అలంకరణ, రాత్రి 8.15 ని.ల నుండి గం.9.30ల వరకు శ్రీ స్వామివారి రథోత్సవం. రాత్రి గం.10.00ల నుండి గం.10.30 నిమిషముల వరకు వేదికపై శ్రీ స్వామివారి అలంకరణ, రాత్రి 10.30 నిమిషములకు శ్రీ స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవము ప్రారంభమగును. గం.3.00 నుండి రాత్రి గం.8.00ల వరకు శ్రీ స్వామివారి దర్శనములు భక్తులకు లభించవు. మరల రాత్రి గం.8.30 నుండి రాత్రి గం.10.00ల వరకు శ్రీ స్వామి వారి దర్శనములు లభించును

ఏప్రిల్ 9 తేది బుధవారం ఉదయం 4.00 గంటల నుండి, ఆరాదనం, విశేష హోమములు, నివేదనం, గ్రామ బలిహరణం, మంగళాశాసనము జరుగును. సాయంత్రము సుమారుగా గం.5.00లకు శేషవాహనము పై తిరుపధి సేవ (ఈ రోజు రాత్రి గం.700లకు తదుపరి శ్రీ స్వామి దర్శనములు భక్తులకు లభించవు) రాత్రి గం. 7.00ల నుండి ఆరాధనం. విశేష హోమములు, గ్రామ బలిహరణం, మంగళాశాసనం, పవళింపు సేవ, కవాట బంధనం.

ఏప్రిల్ 10 గురువారం ఉదయం 4గం. నుండి సుప్రభాతం, ఆరాధనం, విశేష హోమములు, వివేదనం గ్రామ బలిహరణ 7.30 నిమిషముల నుండి వైదిక సదస్యము, మంగళాశాసనము, పూర్తియిన తరువాత సుమారుగా ఉదయం గం.8.00ల నుండి శ్రీ స్వామివారి దర్శనములు ప్రారంభమగును, మధ్యాహ్నం 3.30 లకు పండిత సదస్యం, రాత్రి గం. 6.00 నుండి గం. 7.00ల వరకు సర్వజన మనోరంజని వాహనంపై కొండపైన గ్రామ తిరువీధి సేవ, రాత్రి గం.7.00 లకు ఆరాధన, నివేదనం విశేష హోమములు, గ్రామ బలిహరణం, మంగళాశాసనము పవళింపు సేవ, కవాట బంధనం జరుగును. ఈ రోజు రాత్రి గం.7,00ల తదుపరి శ్రీ స్వామి దర్శనములు భక్తులకు లభించవు.

గమనిక: ఈ రోజు ఉదయం నుండి స్వర్ణ నారసింహళనవాలంకరణతో భక్తులకు దర్శనము లభించును.

ఏప్రిల్ 11 శుక్రవారం ఉదయం గం.4.00 లకు ఆరాధనం, నివేదనం, విశేష హోమములు, గ్రామ బలిహరణం, మంగళాశాసనం. సాయంత్రం గం.5.00 నుండి సూర్యప్రభవాహనంపై శ్రీ స్వామివారి కొండ పైన గ్రామ బలిహరణం, రాత్రి గం. 7.00ల నుండి ఆరాధనం నివేదన, విశేష హోమములు, గ్రామ బలిహరణం, మంగళాశాసనం పవళింపు సేవ, బంధనం జరుగును.

ఈ రోజు రాత్రి గం.7.00ల తదుపరి శ్రీ స్వామి దర్శనములు భక్తులకు లభించవు)

ఏప్రిల్ 12 శనివారం ఉదయం గం.8.30లకు సుప్రభాతం శేష హోమం ఆరాధనం, నివేదనం, విశేష- హోమములు, గ్రామ బలిహరణం, సుమారుగా 6.30 ని.లక పూర్ణాహుతి, మంగళాశాసనము ఆనంతరము చూర్ణోత్సవము, వసంతోత్సవము, తిరువీధి, అవబ్రధోత్సవము (చక్రవారి) మధ్యాహ్నం గం.11.30 ని.లకు రాజభోగం, రాత్రి గం.7,00ల నుండి గం.11.00ల వరకు ఆరాధనం, విశేష హోమములు, నివేదనం, మృగయోత్సవము (అశ్వవాహనం పై తిరువీధ) (దొంగలదోపు ఉత్సవము) ధ్వజుపరోహణము, సంవాద సేవ కవాట వందనం జరుగును.

ఈ రోజు రాత్రి గం.7,00ల తదుపరి శ్రీ స్వామి దర్శనములు భక్తులకు లభించవు

ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం ఉదయం గం.5.30 ని.ల నుండి సుప్రభాతం, గం.8.00ల నుండి వినోదోత్సవము, ముత్యాల పల్లకీ సేవ, ఉదయం గం.11.00ల నుండి మహాసంప్రోక్షణ, ఆరాధనం, బాలభోగం, మంగళ శాసనము, రాజభోగము కార్యక్రమములు జరుగును. ఈ రోజు ఉదయం గం.11.00ల నుండి మధ్యాహ్నం గం.2.30 నిమిషముల వరకు భక్తులకు శ్రీ స్వామివారి దర్శనములు లభించవు. మధ్యాహ్నం గం.2.30 నుండి సాయంత్రం గం.8.00లకు శ్రీ స్వామి వారి దర్శనములు లభించును. సాయంత్రము గం.8.00 లకు ఆరాధనం, శ్రీ పుష్పయాగము, ద్వాదశారాధనలు, ఉయ్యాల సేవ, పవళింపు ఏకాంత సేవతో శ్రీ స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమము సమాప్త మగును. ఈ రోజ సాయంత్రం గం.6.00ల తదుపరి శ్రీ స్వామి దర్శనములు భక్తులకు లభించవు. మరునాడు యధావిధిగా ఉదయం నుండి శ్రీ స్వామి వారి దర్శనములు భక్తులకు లభించును)

గమనిక:

ఏప్రిల్ 7 నుండి 14వ తేదీ వరకు సుప్రభాత సేవ టిక్కట్లు, రెండు పూటలా ఆరాధన సేవ టికెట్లు రద్దు చేయబడును. అంతేకాకుండా ఏడు నుంచి 14వ తేదీ వరకు రాత్రి 7 గంటల తర్వాత భక్తులకు స్వామివారి దర్శనములు లభించవు. 7 నుండి 24 తేదీ వరకు శ్రీ స్వామివారి ఆర్జిత సేవలు అన్ని రద్దు చేయడమైనది. 13వ తేదీ ఆదివారం శ్రీ పుష్పయాగము సందర్భముగా సాయంత్రం గం.6.00లు తరువార భక్తులకు దర్శనములు లభించవని ఈవో తెలిపారు.

# ప్రజా దర్బార్ కార్యక్రమం లో పలు సమస్యల పరిష్కారం.

**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 05పెన్ పవర్ :** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ లో పలు గ్రామాల నుంచి ప్రజలు వచ్చి వారి యొక్క సమస్యలను వినతిపత్రం రూపంలో ఇవ్వడం జరిగింది. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలియజేసి, పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కురుపాం నియోజకవర్గ ప్రజలు అలాగే నాయకులు. కార్యకర్తలు. తదితరులు పాలుగొన్నారు.



# భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి కార్యక్రమం.

- అణుగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్. ఏపీ టిడిపి అధ్యక్షుడు : పల్లా



**గాజువాక పెన్ పవర్, ఏప్రిల్ 05 :** అణుగారిన వర్గాల అభ్యున్నతికి అలుపెరిగిన పోరాటం సాగించిన వ్యక్తి మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా అన్నారు గాజువాక పార్టీ కార్యాలయంలో స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ..డా. బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని అన్నారు . అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు, సమానత్వం స్థాపించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని కొనియాడారు . స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజకీయ నాయకుడిగా, పరిపాలనదక్షుడిగా దేశానికి ఎంతో సేవలందించారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చ విజయకుమార్, నియోజకవర్గం ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు శివ ప్రసాద్, చెరుకూరి నాగేశ్వరావు ముల్కపల్లి పెంటయ్య. పెద్దాడ సోమనాయుడు. తమ్మిన విజయకుమార్, వాసు .తదితర నాయకులు,. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించారు .

## జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆదీప్ రాజ్





**పెందుర్తి, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పెందుర్తి, రాంపురం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి వైఎస్ఆర్సిపి పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జడ్పీటీసీ ఉప్పిలి దేవి కనకరాజు, సబ్బవరం ఎంపీపీ బోకం సూర్యకుమారి రామానాయుడు, పెందుర్తి మండల పార్టీ అధ్యక్షుడు గొరపల్లి సర్పంచ్ గొరపల్లి శ్రీను, వైస్ ఎంపీపీ చిరికి దేవుడు, 95వ వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జూనియర్ అప్పలనాయుడు, దాసరి సత్తిబాబు, గోపి, కోరుబిల్లి సతీష్, బాదిరెడ్డి కృష్ణ, ముప్వల శ్రీను తదితరులు ఉన్నారు.

# మహానుభావుల విగ్రహాలను ఆవిష్కరించడం అదృష్టం



ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు

పెన్ పవర్,చోడవరం,ఏప్రిల్5: ఇందిరా కాలనీలోయువజన సేవా సంఘం,అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు యలక మల్లి బాబు సారధ్యంలో బాబు జగ్జీవన్ రామ్ ,బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను కండెల్లి వెంకట్రావు అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానుభావుల విగ్రహాలు ఆవిష్కరించడం అదృష్టమన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ ఇది నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు.అంబేద్కర్ ప్రపంచ మేధావి అని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ మకుటము లేని మహారాజు అని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్లు దళితులకే కాకుండా అందరి రిజర్వేషన్ కోసం అంబేద్కర్ పాటుపడ్డారని, వారిద్దరీ ఆశయ సాధనకై అందరూ పనిచేయాలన్నారు. అనంతరం యువకులందరూ కలిసి, ఇందిరా కాలనీలో, కళ్యాణ మండపం నిర్మించాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం సమర్పించారు. కళ్యాణ మండప బాధ్యత తనదేనన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రపంచ మేధావుల విగ్రహాలు పెట్టడం మంచి ఆలోచనని, మల్లి బాబును ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గూనురు మల్లు నాయుడు,గునూరు పెదబాబు, చోడవరం సర్పంచ్ బండి నూకాలమ్మ, చోడవరం టౌన్ ప్రెసిడెంట్ దేవరపల్లి వెంకట అప్పారావు, ఎంపీటీసీ పొట్నూరు అరుణ, మాజీ వార్డునెంబర్ఎలకపార్వతి.నడిపూరి దేవుడు మాస్టారు, రెల్లి హక్కులపోరాట సమితి నాయకులు ఎర్రంశెట్టి వరప్రసాద్, నల్లమిల్లి గనిరెడ్డి, ఎంపీటీసీ కొట్టాకు రూపా దేవి,గొర్ల కృష్ణవేణి, సకరు కోటేశ్వరరావు, కొల్లిచిన అప్పారావు, కట్టమూరు మంగరాజు, మూర్తా శ్రీనివాసరావు, గొట్టువాడ సామ్రాట్ కుమార్,ఎలక ప్రసాదు చిన్న%శీ% రాజు, యాగ్గడ నూకరాజు,ఎలకా ఈశ్వరరావు, మరియు అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ విభాగాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ.82.62 లక్షల జీవీఎంసీ నిధులతో తారు రోడ్డుకి శంకుస్థాపన





**గోపాలపట్నం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** జీవీఎంసీ 92వ వార్డు, వెంకటాపురం,కంపరపాలెం దరి హాట్ మిక్స్ టారు రోడ్ నిర్మాణానికి జీవీఎంసీ అభివృద్ధి నిధులు రూ.82.52 లక్షల విలువతో తారు రోడ్డును ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం, ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదగా ప్రారంభోత్సవం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు, శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రోడ్ నిర్మించినందుకు స్థానిక ప్రజలు, నాయకులు ఎమ్మెల్యేకి, జోన్ 8 జోనర్ కమిషనర్ హేమలత, 89వ వార్డ్ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, డిఈ వీరయ్య మరియు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, బొడ్డెటి విజయ్, నందవరపు సోములు, ఆయతంశెట్టి గోపీ, కంపర ఆనంద్, మూర్తి పట్నాయక్, దాడి రమేష్ నాయుడు, ఎల్లపు తతబాబు ,దాడి సురేష్ , గొంతిన శ్రీను , కంచిపటి నాగమణి పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళు లర్పించిన బెహరా భాస్కరరావు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** జీవీఎంసీ 91వ వార్డు, లక్ష్మీ నగర్, ఈ బ్లాక్, నాలుగు కుళాయిలు దరి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కర రావు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండి దుర్గేష్ గొటివాడ వెంకటేశ్వరరావు, సాధు రావు, సీతారాం, ఇండుకుబిల్లి ఉమామహేశ్వరరావు, వెంకట్, అనంత్, టి. రమేష్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అశోక్ చక్రవర్తి జయంతి



**ములగాడ, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** అశోక్ చక్రవర్తి జయంతి ని పురస్కరించు కొని విశాఖపట్నం లోని మల్కాపురం వద్ద ఉపాలి బుద్ధవిహార మరియు ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్, మరియు విశాఖపట్నం జిల్లా వారు సంయుక్తం గా అశోక్ చక్రవర్తి జయంతి నీ చాలా ఘనంగా గా నిర్వహించరూ
పెయ్యిల సిద్ధార్ధ ఆహ్వానం పలికారు. మట్టా కృష్ణారెడ్డి , పోలారావు,గౌతం బాబు, అశోకుని , అంబేడ్కర్,గౌతం బుద్ధ చిత్రపటానికి పూలమా ల అలంకరించారు. బోరవేణుగోపాల్ గౌతం, సింహాద్రి బుద్ధ వందనం నిర్వహించారు. అశో కుడు బౌద్ధదమ్మానికి చేసినటువంటి సేవలను కొనియాడారు.
ఈ కార్యక్రమం లో కర్రి సత్యనారాయణ,భీమ రావు, కామేశ్వర రావు, ఆనందరావు,ధర్మారా వు,సింహాద్రి, ఉదయకుమార్,తదితరులు పాల్గు నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో..

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప సమాజ సేవకుడు డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఇ.శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు, సమానత్వం స్థాపించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. భారతదేశ రాజ్యాంగంలో సామాజిక న్యాయాన్ని సుస్పష్టం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజకీయ నాయకుడిగా, పరిపాలనదక్షుడిగా దేశానికి ఎంతో సేవలందించారు. ఆయన ఆశయాలను అనుసరిస్తూ, సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ టి.లక్ష్మి, ఇతర జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**శిబిరాన్ని సందర్శించిన వైసీపీ మండల అధ్యక్షులు బెహరా**



**వేపగుంట, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** ప్రముఖ వాణిజ్య నేత శిష్టకరణాల సంఘం జాతీయ సలహాదారులు దివంగత డబ్బీరు వెంకటరావు జ్ఞాపకార్థం, ఆయన మిత్రమండలి చింతలగ్రహారం గ్రామస్తులు ఆర్.ఎం.ఎస్.యూత్ శనివారం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలగ్రహారం పరిసర గ్రామాల్లో డబ్బీరు వెంకటరావు చేసిన సేవలకు, ఆయన గౌరవార్థం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచిత మందులతో పాటు కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేయబడతాయని, అవసరమైన వారికి శస్త్ర చికిత్స చేయబడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు**





**గోపాలపట్నం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** జీవీఎంసీ 91వ వార్డ్, గోపాలపట్నం, లక్ష్మీ నగర్, నాలుగు కుళాయిలు మరియు బాజీ జంక్షన్లో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పాల్గొని, జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా
ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదిగ వెల్ఫేర్ సోసిటీ సభ్యులు కడితి సాదురావు, మరీదుపుది రమేష్ బాబు, గొట్టివాడ సీతారాం, నాగరాజు, గొట్టివాడ వెంకటేశ్వరరావు, ఉప్పెటి శివ, మునురు గోవింద్, అలజంగి శ్రీను, పొలాసపల్లి రమేష్, ఇందుగుబిల్లి శ్రీను, ఉమా, గోరెంట్ల శ్రీను, ఏలుసురి శివ, టీడీపీ నాయకులు నారిపిన్ని సత్తిరాజు, బంగారు తులసిరామ్, నరవ అనూష, శ్రీకుమార్, కనకకుమార్ , కొల్లి అప్పారావు, కొండ, శ్రీను, దళిత సంఘాల నాయకులు ఆదినారాయణ, బండి దుర్గేష్, సామాజిక కార్యకర్త ఇందుగుబిల్లి ఉమామహేశ్వరరావు, ఒలిగింటి అప్పారావు, బోనెల రామకృష్ణ, మొదలగున్న దళిత సంఘ సభ్యులు, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతపల్లి లో చిరుజల్లులకే విద్యుత్ అంతరాయం

**ఆరోపిస్తున్న విద్యుత్ వినియోగదారులు.**



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 5 :-** చిరుజల్లులకే విద్యుత్ అంతరాయం ఏర్పడి చింతపల్లి, జి కె వీధి మండలం శనివారం రాత్రి 8 గంటలవరకు చీకట్లో ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ శాఖ అధికారుల ఉధాశీన వైఖరి కారణంగా విద్యుత్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని విద్యుత్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. చినుకు పడినా, చిరుగాలి వీచినా చింతపల్లిలో చీకట్లో అలముకుంటున్నాయి. ప్రతిసారి ఈ సమస్య తలెత్తుతున్నప్పటికీ ఆ శాఖ అధికారులు ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టడం లేదు. విద్యుత్ ఉత్పత్తి మన్య ప్రాంతంలో జరుగుతున్నప్పటికీ మన్యవాసులకు విద్యుత్ అందని ద్రాక్షగా మారుతుంది. మన్య ప్రాంతంలో ఇప్పటికీ విద్యుత్తు లేని గ్రామాలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. అటువంటి మన్యానికి ముఖ్య మండలాలైన చింతపల్లి, జికే వీధిలలో చినుకు పడినా, చిరుగాలి వీచినా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. ఈ సమస్యను పరిష్కరించవలసిన ఆ శాఖ అధికారులు మండల కేంద్రాలలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం వలననే ఇటువంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందని విద్యుత్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి మన్య ప్రాంతంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడడంతో పాటు మండల కేంద్రాలలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించవలసిందిగా విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

# మైనరు బాలికపై లైంగిక దాడి పోక్సో కేసు నమోదు

- పోక్సో కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నాం
- విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 5. :**విజయనగరం జిల్లా ఎల్.కోట మండలం రంగరా యపురం గ్రామంలో 5సం.ల మైనరు బాలికపై లైంగిక దాడికి పాల్పడిన 17సం.ల మైనరు బా లుడ్ని అదుపులోకి తీసుకున్నట్లుగా విజయ న గరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఏప్రిల్ 5 న ఎల్.కోటలో నిర్వహించిన మీడియా సమావేశం లో వివరాలు వెల్లడించారు.రంగరాయపురం గ్రామంలో ఏప్రిల్ 4న రాత్రి టీవీ చూసేందుకు మైనరు బాలిక ఇంటికి వచ్చి, ఇంటిలో ఇతర కుటుంబ సభ్యులు వేరే పనుల్లో ఉండగా, మైనరు బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లుగా మైనరు బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్ కోట పోలీసులు పోక్సో కేసు నమోదు చెయ్యగా, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆదేశా లతో దర్యాప్తు చేపట్టారు.నేరంకు పాల్పడిన 17 సం.ల మైనరు బాలుడ్ని అదుపులోకి తీసుకొని, వైద్య పరీక్షలు నిర్వహించి జూవినల్ జస్టిస్ కోర్టుకు తరలించామన్నారు.
జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో ఈ కేసు లో నిందితుడిని గంటల వ్యవధిలోనే అదుపు లోకి తీసుకున్నట్లుగా డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఎల్ కోట లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అ ప్పల నాయుడు, ఎల్ కోట ఎస్సై నవీన్ పడాల్ పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదమునకు విరాళం



**సింహాచలం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదమునకు విశాఖపట్నం, గాజువాక, శ్రీనగర్కు చెందిన ఎం.అప్పలరత్నం మరియు వారి కుమారులు స్వామివారి నిత్య అన్నప్రసాదంనకు లక్ష రూపాయలు నగదు చెల్లించి రసీదు పొందారు. వీరికి స్వామివారి నిత్య అన్న ప్రసాదం సహాయ కార్యనిర్వాహణాధికారి పిల్లా శ్రీనివాసురావు లక్ష రూపాయల బాండును వీరికి అందజేస్తారు. స్వామివారి దర్శనము అనంతరము వేద పండితుడిచే వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి ప్రసాదాలను అందించారు.

# నలుగురు అనుమానిత వ్యక్తుల అరెస్ట్



ముంచంగిపుట్టు ఎస్ఐ జే రామకృష్ణ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 05.** మండలములో గల దోడిపుట్టు పంచాయతీ పరిసర ప్రాంతాల్లో అనుమానంగా సంచరిస్తున్న నలుగురు వ్యక్తులను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పజెప్పినట్లు ముంచంగిపుట్టు ఎస్సై జే రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టుబడ్డ నలుగురు అనుమానస్పద వ్యక్తులను విచారించగా పాయకరావుపేట, తుని, పరిసర ప్రాంతాలకు చెందిన వారన్నారు. వారు అక్కడ టీవీఎస్ ఎక్సెల్ బైక్ దొంగతనం చేసి దాన్ని అమ్ముట కొరకు ఏజెన్సీ ప్రాంతానికి వచ్చినట్లు తెలియజేశారన్నారు. సదరు విషయంపై తుని రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు పట్టుబడటంతో మండల వాసులు భయాందోళనకు గురవుతున్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 05:** సత్యం రాంపండు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దేశంలోని అణగారిన వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు మరియు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. శనివారం నాడు సీతానగరం మండలంలోని ఇనగంటి వారి పేట బాబు జగ్జీవన్ రావ్ యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో సర్పంచ్ సత్యం రాంపండు నేతృత్వంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామస్తుల సమక్షంలో కేక్ కటింగ్ చేశారు.. పేదల కోసం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆయన చేతుల మీదగా ప్రారంభించారుఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడు తూ భారత దేశంలో అనేక సంస్కరణలు తీసుకురావడమే గాక పరిపాలన దక్షితలో తన మార్కును చూపించి ఎంతోమందికి ఆయన ఆదర్శంగా నిలిచారన్నారు. దేశ ఉప ప్రధానమంత్రి గానూ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ తీసుకున్న అసంఖ్యాక నిర్ణయాలు దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాయని, ముఖ్యంగా కేంద్ర వ్యవసాయ,ఆహార శాఖ మంత్రిగా ఆయన దేశంలోని ఆహార సమస్యల పరిష్కారం కోసం హరిత విప్లవానికి నాంది పలికారాన్నారు. ఎవరైతే వారు జీవించినంత కాలం ప్రజా హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకుని చెరగని ముద్ర వేసుకుంటారో అటువంటి వారికి విగ్రహాలను నెలకొల్పడం జరుగుతుందని ఆ కోవలోకే బాబూ జగ్జీవన్ రామ్ వస్తానన్నారు నిరుపేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన పురస్కరించు కుని అందరి నాయకులను సమన్వయం చేసుకుంటూ ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన ఇనగంటి వారి పేట బాబు జగ్జీవన్ రావ్ యూత్ సర్కిల్, సర్పంచ్ సత్యం రాంపండును ఈ సందర్భంగా జక్కంపూడి రాజా అభినందించారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా జక్కంపూడి రాజా కోరారు.. ఈ కార్యక్రమంలో కరుటూరి హరిబాబు, గుర్రాల జోష్ణ,సుజీ రాజు,సత్యం మదన్ మోహన్ బాబు, షేక్ ఇబ్రహీం,పెందుర్తి దాసు,సాదే చంటిబాబు గాడి రవికుమార్,యేసు, ఎల్లమిల్లి రాజు,శేఖర్ ఎల్లమీల్లి రాము, దూడపల్లి కిరణ్, కొల్లి వెంకన్న కొల్లి చిరంజీవి, ఐ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

# కదలని మురుగు... దోమల ముసురు



**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 5 :** దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం ఏపూరు గ్రామంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కచ్చా డ్రైన్ లలో మరుగు ముందుకు కదలడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య కార్మికులు కచ్చా డ్రైన్ లలోని మురుగును చూసి వెళ్ళిపోతున్నారే తప్పా, మురుగు తొలగించే ప్రయత్నం చేయటం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. కార్మికులు వచ్చి, పూడిక తీస్తున్న మురుగు ముందుకు కదలక పోవడంతో దోమలు వ్యాప్తి చెంది నివాసితులు అవస్థలు పడుతున్నారు. చిన్న కాలువలు కలిసే ప్రధాన కాలువలో సమస్య ఉందని, దీంతో వర్షం వచ్చినప్పుడు వర్షపు నీరు వెళ్లే దారి లేక గ్రామంలోని కళ్యాణమండపం రోడ్డు, సబ్ స్టేషన్ కు వెళ్లే ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచి రహదారులు చిద్రమవుతున్నాయని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి మురుగు ముందుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 05:** సీతానగరం మండలంలోని చిన కొండేపూడి రైతు సేవా కేంద్రం వద్ద శనివారం నాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తు బల రామకృష్ణ ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కోసం గిట్టుబాటు ధరలు కల్పించామని, పండించిన ప్రతి గింజ కూడా కొనుగోలు చేస్తామని, రైతులకు కావలసిన పరికరాలు ధాన్యం సంచులు అవసరమైన మేరకు సకాలంలో అందిస్తామని, రైతును రాజుల బ్రతికేలా , రైతు కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా చూసే భాధ్యత మన ప్రభుత్వం తరపున నేను తీసుకుంటున్నాను అని సభాముఖంగాతెలియపరిచారు.

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేశామని అలాగే గత ప్రభుత్వం ఇచ్చిన ధర కంటే ఇప్పుడు అధిక ధరకు కొనుగోలు చేసి రైతుల అభ్యున్నత్తికి పాటు పడే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలియజేసారు, అదే విధంగా గతంలో ధాన్యం అమ్ముకోవడానికి ఎక్కడో దూరంగా ఉన్న రైస్ మిల్లులకు వెళ్లి అమ్ముకునేవారని కానీ నేడు మీకు దగ్గరగా అందుబాటులో ఉండే ఏదైనా రైస్ మిల్ నందు ధాన్యం అమ్ముకునే వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు.రైతులకు ఎప్పుడు ఏ కష్టమొచ్చినా నేను మీకు అండగా ఉంటానని తెలియజేసారు,

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చిన రాముడు , ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ , అగ్రికల్చర్ ఏడి మల్లిఖార్జున రావు, ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, మండలం వ్యవసాయ శాఖ అధికారి కే. సూర్య రమేష్, ఎమ్మెస్వో , జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో భారీ వర్షం



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 5:** జగ్గంపేట మండల వ్యాప్తంగా శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై నల్లని మబ్బులు కమ్ముకుని ఎడతెరిపి లేకుండా గంట పాటు వర్షం కురిసింది. అకస్మాత్తుగా కురిసిన వర్షంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లన్నీ జలమయ మాయ్యాయి. డ్రైనేజీలు పొంగి పొర్లాయి. ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో మామిడి, జీడి మామిడి పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఉదయం నుంచి ఎండ వేడిమికి ఉక్కపోతకు గురైన ప్రజలు సాయంత్రం కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడడంతో ప్రజలు సేదతీరారు.

# జిల్లాలో గ్రామపంచాయతీలు టెండర్ల వ్యవస్థకు మంగళం పాడేసాయి





**జిల్లాలో గ్రామ పంచాయతీలలో అమ్మకాలు, కొనుగోళ్లు, వేలం పాటలు, పారిశుద్ధ్య సామాన్లు రిపేర్లు వంటి పనులు నిర్వహించాలంటే జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల ప్రకారం టెండర్లు పిలిచి, గుత్తి దారులను నియమించి వారికి మాత్రమే పనులు అప్పగించాలనే నిబంధన ఉన్నప్పటికీ వాటిని పాటించకుండా ఇష్టా రీతిన బిల్లులు పెట్టి చెల్లింపులు చేయడంతో నిధుల దుర్వినియోగం జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీలు టెండర్ల వ్యవస్థకు మంగళం పాడేసాయి. ఇష్టా రాజ్యంగా గ్రామ పంచాయితీలు కొనుగోళ్లు, అమ్మకాలు, రిపేర్లు వంటి పనులు నిబంధనలు పక్కన పెట్టి గుట్టేదారులతో కాకుండా ఇతరులకు పనులు అప్పగించి, వారికి బిల్లులు చెల్లిస్తూ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ప్రచారం జరుగుతుంది.**

**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 5:** ఏ గ్రామ పంచాయతీ అయినా రోజువారీ మార్కెట్ పాటలు, వారపు సంత పాటలు, కబేళా, షాపింగ్ కాంప్లెక్స్ ఉన్న షాపుల వేలంపాట, పాత చౌకులు, లైవ్, సున్నం, బ్లీచింగ్, ఫాగింగ్ రసాయనాలు, పారిశుద్ధ్యం సేకరించే వాహనాల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, స్పేర్ పార్టులకు కొనుగోళ్లుకు సంబంధించి టెండర్లు పిలవకుండానే ఇష్టారీతిన ఇతరులకు పనులు అప్పగించి 15వ ఆర్థిక సంఘం నిధులు చెల్లింపులు జరుగుతున్నా పట్టించుకునే నాధుడు కరవయ్యాడు. దీంతో గ్రామపంచాయతీలు నిబంధనలకు పాత్ర వేసి పనులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నాయి.

దేనికి నిబంధనలు పాటించరు

పారిశుద్ధ్య పర్యవేక్షణ పనులకు గాను కాంట్రాక్టు సిబ్బందిని నియమించడం, లైసెన్సు కలిగిన వారిని పారిశుద్ధ్య వాహనాలకు డ్రైవర్లుగా నియమించడం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ సిబ్బందిని నియామకానికి ఫిట్టర్ లేదా ఎలక్ట్రీషియన్ విద్యార్హతలను పరిగణలోనికి తీసుకోకపోవడం వంటివి జిల్లా వ్యాప్తంగా అధిక శాతం పంచాయితీల్లో నెలకొంది.

తుప్పు పట్టని రిక్షాలకు, విద్యుత్ మోటార్లకు కాళ్లు వస్తున్నాయి

చిన్న చిన్న రిపేర్లకు నోచుకోకపోవడంతో అవి మూలన పడి కొన్ని తరలిపోతున్నాయి, మరికొన్ని చోరుల పాలవుతున్నాయి. ఒకటి, అర పనిచేస్తున్న వాటికి ఏడాదికి రెండు మూడు పర్యాయాలు రిపేర్లు అంటూ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేస్తున్నాయి. జిల్లా పంచాయతీ ఉన్నతాధికారి స్పందించి ఆర్థిక సంఘం నిధులు దుబారా కాకుండా, గ్రామ పంచాయతీలలో టెండర్ వ్యవస్థను పునరుద్ధరించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# నేలకొరిగిన భారీ వృక్షం -స్టాంబించిన రవాణా



**మారేడుమిల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 5:-** అకాల వర్షాల కారణం గా శనివారం మారేడుమిల్లి మండలంలో భారీ ఇదురు గాలులతో కూడిన వర్షం రావడంతో మారేడుమిల్లి దేవరపల్లి గ్రామాల సరిహద్దు లో భారీ వృక్షం నెలకొరగడం తో గంటల తరబడి రవాణా స్టాంబించింది. శ్రీరామ నవమి సందర్బంగా భద్రాచలం వెళ్లే భకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరితో పాటు రోడ్డు ప్రమాదం లో గాయపడిన ఇరువురు వ్యక్తులను తరలిస్తున్న అంబులెన్సు కూడా గంటల తరాబడి నిలిచి పోయింది. మారేడుమిల్లి మండలం పుల్లంగి పంచాయతీ గుంపే నగండి గ్రామస్తులు మారేడుమిల్లి నుండి గుంపిన గండి వెళ్తుండగా ప్రమాదం సంభావించింది. వీరిని హుటా హుటిన రంపచోడవరం రిఫరల్ ఆసుపత్రి కి తరలిస్తుండగా గంటల పాటు స్టాంబించిన రవాణా లో ఇరుక్కు పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎట్టకేలకు స్థానిక గిరిజనులు సహాయంతో చెట్టు ను త్వరిత గతిన తొలగించందంతో రవాణా పునరుద్దరణ అయ్యింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకొని గమ్యం స్థానాలకు సురక్షతంగా చేరుకున్నారు.

# నేడు బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న జెండా స్థూపాల వద్ద బిజెపి పతాకాన్ని ఆవిష్కరించ నున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ శనివారం తెలిపారు. నియో జకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజి ,నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు. ఉదయం బిజెపి కార్యాలయం, జీవి మాల్ సెంటర్, ఓవర్ బ్రిడ్జి, పాతూరు సెంటర్ వద్ద, పెద్ద మసీదు సెంటర్, ఓవర్ బ్రిడ్జి తణుకు బస్టాండ్ వద్ద బిజెపి పతాకం ఎగుర వేస్తారని శ్రీనివాస్ వివరించారు.

# పరిశోధనలకు పునాది సైన్స్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 5:** పరిశోధనలకు పునాది సైన్స్ అని ఏపీ నిట్ డీన్ ప్లానింగ్, డెవలప్ మెంట్ డాక్టర్ వి.సందీప్ సూచించారు. రాజమండ్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎం.ఎస్సి కెమిస్ట్రీ విభాగానికి చెందిన 33 మంది విద్యార్థులు ఏపీ నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ దేశ ప్రగతికి, పురోభివృద్ధికి పరిశోధనలు ఎంతగానో దోహదపడ తాయని చెప్పారు. శాస్త్రవేత్తలు ఒక గొప్ప వైజ్ఞానిక ప్రాజెక్టు కోసం ప్రయోగశాలలో ఏళ్ళ తరబడి అంకితభావంతో పనిచేస్తారని, వారి స్పూర్తితో విద్యార్థులు కళాశాల స్థాయిలోనే సరికొత్త ఆలోచనలతో నవకల్పనకు బాటలు వేసుకోవాలని సూచించారు. శాస్త్ర, సాంకే తిక రంగాల్లో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న విప్లవాత్మక పరిణామాలను అంచనా వేస్తూ ముందుకు సాగాలన్నారు. ఫార్మసి, వ్యవసాయ, మెటీరియల్ సైన్స్, ఎన్విరాన్మెంట్, ఫుడ్, పోరెన్సిక్ వంటి రంగాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు న్నాయని, వాటిని అందిపుచ్చుకునే సాంకేతిక నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలని వివరించారు. ముందుగా విద్యార్థులు సైన్స్ ప్రయోగశాలలను సందర్శించి అక్కడ జరుగుతున్న పరిశోధనలు,ప్రాజెక్టుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మూర్తి, శర్మ, రంగారావు, శివ, దుర్గాప్రసాద్, సూర్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ సేవలందించిన వ్యక్తి జగజ్జీవన్ రామ్ - శ్రీనివాసరావు



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 5.** దేశానికి 40 ఏళ్లు సుదీర్ఘంగా సేవలందించిన మహోన్నతమైనవ్యక్తి మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ అని మండల ప్రత్యేక అధికారి టి శ్రీనివాసరావు, ఎంపీడీవో బి ఎస్ ఎస్ శ్రీనివాసులు కొనియాడారు. జగజ్జీవన్ 117వ జయంతి వేడుకలు స్థానిక మండల పరిషత్ కార్యాలయం, ఎస్సీ వసతి గృహం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు. చదువు అన్నిటికీ మూలం కాబట్టి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనురాధ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వట్లూరులో నిబంధనలు పాటించని ప్రైవేటు హాస్టళ్లు



**పెన్ పవర్, ఏప్రిల్ 05:** దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో నివాసిత గృహాల్లో హాస్టల్ నిర్వహణ పై ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. హాస్టళ్లలో ఇటువంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా, విద్యాశాఖ నుండి అనుమతులు తీసుకోకుండా ఈ హాస్టళ్లను నిర్వహించడంపై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి, గ్రామస్తుల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. హాస్టళ్లలో ప్రమాదాలు సంభవిస్తే తప్ప అధికారులు ఈ విషయంపై స్పందించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి సమీపంలో ఇంజనీరింగ్, తదితర విద్యాసంస్థలు ఉండడంతో అక్కడ చదివే విద్యార్థులు ఈ ప్రైవేట్ హాస్టలను ఆశ్రయిస్తున్నారు. మరో ప్రక్క నివాసిత గృహాల్లో ప్రైవేట్ హాస్టళ్లను నిర్వహిస్తున్నప్పటికీ పంచాయితీ అధికారులు వాటికి కమర్షియల్ టాక్స్ విధించకుండా నివాసిత గృహాల టాక్స్ మాత్రమే విధించడం తో వీటి సంఖ్య రోజుకి పెరుగుతోంది. హాస్టల్ ను బెల్టు షాపులు పక్కన, అపరిశుభ్ర వాతావరణానికి దగ్గరలోనూ నిర్వహించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు వాటి ప్రభావం తమ పిల్లలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రైవేటు హాస్టల్ లో హాస్టల్ నిర్వహణ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన...



**అడ్డతీగల,పెన్ పవర్, ఏప్రిల్05:** అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలలో నివశిస్తున్న గర్భిణీ స్త్రీ లకు అవగాహనా అవసరం ఉందని హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ పండా. సతీష్ అన్నారు..
సామాజిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రక్కల పంచాయతీలకు చెందిన నెలలు నిండిన గర్భిణీలు ప్రసవాలు హాస్పిటల్ లో చేసుకోవడం వల్ల తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని ,సిహెచ్సి డాక్టర్ ప్రసన్న దేవి తెలిపారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పలు జాగ్రత్తలపై తమ వైద్య సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఇంటి వద్ద ప్రసవాలు జరిగితే కలిగే నష్టాలు ఆసుపత్రిలో ప్రసవాలు జరిగితే తల్లి బిడ్డకు కలిగే లాభాలపై గర్భిణీ స్త్రీలకు వివరించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కౌన్సిలర్ నారే .వాసు మాట్లాడుతూ, రక్తహీనత ఉన్న గర్భిణీలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ,ఆరోగ్య సూత్రాలు పాటించాలని నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని పండ్లు ,ఆకుకూరలు, పప్పు, మాంసము, చేపలు వంటివి తీసుకుంటే మంచిదన్నారు. గర్భిణీ స్త్రీలు పాటించే జాగ్రత్తలు వల్ల వారికి సాధారణ ప్రసవాలు ఎలా జరుగుతుందో డాక్టర్ ప్రసన్న దేవి వివరించారు. ఆలా జరగడంతో అప్పుడే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని శిశువుల్లో రోగ నిరోధక శక్తి పని తీరు మెరుగుపడుతుందని అన్నారు. వైద్యులు సూచనలు తప్పక పాటిస్తే సిజేరియన్ ప్రసవాలు జరిగేందుకు ఆస్కారం తక్కువగా ఉంటుందని, ప్రతి గర్భిణి తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనివ్వాలని ఆమె అన్నారు. గర్భం దాల్చిన నుండి వైద్యులును సంప్రదించి పరీక్షలు చేసుకుంటూ మందులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది వరలక్ష్మి, రామలక్ష్మి, జి డి.ఏ దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆశాజ్యోతి డా.బాబూ జగ్జజీవన్ రామ్ 117 జయంతి వేడుకలు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 5:**స్వాత్రంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జజీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది.ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిలు గా గ్రామ సర్పంచ్ మెర్ల శ్రీరామ చంద్రమూర్తి, టీడీపీ గ్రామ ఉపాధ్యక్షుడు మెర్ల లక్ష్మపతి బాబు జగ్జజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వతంత్ర పోరాట సమయంలో ఆయన సేవలను కొనియాడారు.విశిష్ట అదితిలుగా గంధం యాకోబు మాదిగ-ఎం.ఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి, ముప్పిడి రాజు -ఎం. ఎస్పీ మండల అధ్యక్షుడు, కొమ్మర సత్యనారాయణ, సవరపు సత్యనారాయణ, కౌలురి సుందరరావు, గ్రంధి పువ్వు రామరావు, ములగలేటి వెంకన్న, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత కొరవడి.. పగుళ్ళి చ్చి

**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 5 :** అధికారుల పర్యవేక్షణ లోపం.. గుత్తేదారుల ఇష్టారాజ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో వేసిన రోడ్లు కొద్దికాలంలోనే దెబ్బతింటున్నాయి. ఈ పరిస్థితి దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం ఏపూరి గ్రామంలో నెలకొంది. గ్రామం లోని పలు కాలనీలకు ప్రవేశించే



ప్రధాన రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో నిర్మించిన రెండేళ్లకే ప్రధాన రహదారి మార్గం సిసి రోడ్డును చూసి ప్రజలు విసుపోతున్నారు. నిర్మాణపు పనులు చేసిన కొద్ది కాలానికే రోడ్డంతా పగుళ్ల ఇచ్చింది. నిర్మించిన కొద్ది కాలానికె పగుళ్ల ఇవ్వడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారులు నాసిరకంగా పనులు చేస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ హాల్లో బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకలు

**జంగారెడ్డిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:5:**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం జంగారెడ్డిగూడెం టౌన్ లో బార్ అసోసియేషన్ హాల్లో బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించిన అధ్యక్షులు జి ఎస్ ఆర్ మూర్తి సెక్రటరీ విత్తనాల రాజు మరియు కమిటీ సభ్యులు సీనియర్. జూనియర్ న్యాయవాదులు పాల్గొని జయప్రదం చేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు వారు మాట్లాడుతూ జగజీవన్ రావ్ 117వ జయంతి జరుపుకోవడం మన పూర్వజన్మ సుకృతం దళితుల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల అభ్యుదయ నాయకుడు అని కొనియాడారు ఈయన 40 సంవత్సరాలు పార్లమెంటేరి యన్ గా వివిధ శాఖల కేంద్ర మంత్రివర్యులుగా కొనసాగి అనేక సంస్కరణలు చేసి దళితుల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహా యోధులుగా కొని ఆడారు ఈయన జయంతి వేడుకలు మానవాళి ప్రతి ఒక్కరు పాల్గొనాలని కుల మతాలకు అతీతంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు ఈ జయంతి వేడుకలు పాల్గొన్న



న్యాయవాదులు టీఎస్ ఎన్ మూర్తి ఆనంద్ ఎంజీఆర్ మోహన్ రావు బొడ్డు వాసు వింజమూర్ కిషోర్ మణికుమార్ వసంతరావు కృష్ణారెడ్డి కోటేశ్వరరావు లలిత కుమారి వరప్రసాద్ తదితరు న్యాయవాదులు పాల్గొని ప్రసంగించారు

## ఈదురు గాలులతో విరిగిన విద్యుత్ స్తంభాలు



**గోపాలపురం/దేవరపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 5 :**వాతావరణంలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకున్నాయి. వేసవిలో ఎండలు రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. భానుడి భగభగలకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఈ తరుణంలో వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. ఆకాశం ఒక్కసారిగా మేఘమృతమైయింది. ఉరుములు, మెరుపు లతో కూడిన గాలులు వీచాయి. ముఖ్యంగా దేవరపల్లి, గోపాలపురం గ్రామాల మధ్యలో ఉన్న పొలాల పరిసరాలలో ఈదురు గాలులు బాగా వీచాయి. శనివారం మధ్యాహ్నం సమయంలో వీచిన ఈ గాలులకు సుమారు 8 వరకు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. కొన్ని చోట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు సైతం నేలకొరిగాయి. రహదారుల వెంబడి ఉన్న చెట్లు,వృక్షాలు విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో విద్యుత్ వైర్లు తెగి కింద పడ్డాయి. దీనితో విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. దేవరపల్లి ఎలక్ట్రికల్ ఏఈ సిహెచ్ వెంకట్రావు పర్యవేక్షణలో సిబ్బంది అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి విద్యుత్ను పునరుద్ధరణ పనిలో నిమగ్నమయ్యారు. అందుకు సంబంధించిన పనులను శరవేగంగా




చేస్తున్నారు. అయితే ఈ అకాల గాలుల వలన తీవ్ర నష్టం వాటిలిందని పలువురు గగ్గోలు పెడుతున్నారు.

## జగజ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి. కూటమి నేతలు



**గోపాలపురం/దేవరపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 5.** భారత మాజీ ఉప ప్రధానిగా, స్వాతంత్ర సమరయోధునిగా, కేంద్ర మంత్రిగా బాబు జగజీవన్ రామ్ సుదీర్ఘకాలం తన సేవలను అందించారని కూటమి నేతలు కొనియాడారు. జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు దేవరపల్లి మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుకున్నారు. దేవరపల్లిలో జరిగిన కార్యక్రమానికి జనసేన నియోజకవర్గ ఇన్చార్జి డి సువర్ణరాజు, టిడిపి సీనియర్ నాయకులు గన్నమణి హరికృష్ణ, సుంకర దుర్గారావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు తాతపూడి సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూటమి నేతలు మాట్లాడారు. జగజ్జీవన్ రామ్ 40 సంవత్సరాలు పాటు సుదీర్ఘంగా తన సేవలను దేశానికి అందించారన్నారు. దానికి ప్రధాన కారణం ఆయన ఆ రోజుల్లో ఉన్నత విద్య అభ్యసించటమే అన్నారు. నేటి యువత ఆయనని ఆదర్శంగా తీసుకుని విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించాలన్నారు. అలాగే సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కడిమి వీర కుమారి,మాజీ సర్పంచ్ సిర్ర రామారావు, మాజీ ఎంపీటీసీ కడిమిరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ ప్రముఖులు, బాబు జగజ్జీవన్ రామ్ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రామ నవమి సందర్భంగా. రేపు నాన్ వేజ్ విక్రయాలు బంద్.

**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 5 :**శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం మండపేట లో నాన్ వెజ్ విక్రయాలు బంద్ చేస్తున్నట్లు పుర పాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. మండపేట లో వున్న స్లేటర్ హౌస్(కబేలా) మూసి వేస్తారని తెలిపారు. మార్కెట్, ఇతర ప్రాంతాల్లో ఎక్కడా మేక, కోడి, పంది, గొడ్డు మాంసాన్ని విక్రయించారదని ఆదేశాలు జారీ చేశారు. చేపలు అమ్మకాలు చేయకూడదని తెలిపారు. ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, షాప్ సిజ్ చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో, ఇళ్లలో జంతు వధ చేస్తే చర్యలు వుంటాయని చెప్పారు.



## దళితుల ఆశా కిరణం బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు





### ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు

**టి. నర్సాపురం,పెన్ పవర్, ఏప్రిల్ 5:** మండల కేంద్రంలో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతివేడుకలలో అడపా నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి,విగ్రహానికి పూలమాలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడిగా, ఉప ప్రధానమంత్రిగా భారతదేశానికి ఎనలేని సేవలు అందించిన ప్రజానాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ నందులకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఆయన స్వతంత్ర భారత ఉద్యమకారుడు. అలాగే కుల వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన పోరాటయోధుడు, హరిత విప్లవకారుడు, భారతదేశ ఉప ప్రధాని ఇలాంటి మహనీయుడు గురించి ఈ జన్మదినం వేడుకల్లో మిమ్మలందరిని కలుసుకొని మాట్లాడటం నాకు చాలా ఆనందదాయనియమైన విషయమని ఆయన తెలిపారు. టీ నర్సాపురం ఎస్సై జయ బాబు మాట్లాడుతూ ఈ దేశం శాంతిభద్రతలకు సౌభాగ్య నిలయం ఇలాంటి మహనీయుని జన్మదినోత్సవ సందర్భంగా మనం మన జీవిత అనుభవం లో ఒక మంచి స్ఫూర్తి పాఠాన్ని నేర్చుకోవాలని కొనియాడారు. నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, దేశంలోని అణగారిన వర్గాల ప్రజల సంక్షేమ కోసం నిరంతరం శ్రమించిన నాయకుడని కొనియాడారు. సీనియర్ వైఎస్ఆర్ పార్టీనాయకుడు దేవరపల్లి ముత్తయ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి జరుపుకోవడం మన పూర్వజన్మ సుకృతం దళితుల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల అభ్యుదయ నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ లంక జయబాబు, జనసేన ప్రోగ్రాం కమిటీ సభ్యులుసిహెచ్ నవీన్, నందిపాము రవి, నర్లపాటి దుర్గయ్య, జీజువారపు జయరాజు బొక్కా శ్రీను, వేల్పుల , రాయల పీరయ్య, నారపాము దుర్గారావు, మరియు బాబు జగ్జీవన్ రామ్ యూత్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిగా ముందుకు సాగాలి

- ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ (ఎంఎల్ )పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 05:**అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని సిపిఐ (ఎంఎల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు పేర్కొన్నారు, శనివారం నాడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సీతానగరం మండలంలోని చిన కోండేపూడి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల కార్యక్రమాల్లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన అన్నారు, జగజ్జీవన్ రామ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన చూపిన మాటలో నేటి యువత ముందుకు సాగాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి, టి .రమేష్, సిద్దే నాగరాజు, చిడిపీ వీర్రాజు, చిడిపి దావీద్, చిడిపి వెంకటరమణ, చిడిపి సత్యానందం, చిటిపి శ్రీను, సిర్రా బ్రహ్మ కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

## నారాయణలో కిడ్స్ గ్రాడ్యుయేషన్

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 5:** స్థానిక రామారావు పేట లోని నారాయణ స్కూల్ లో కిడ్స్ గ్రాడ్యుయేషన్ వేడుకలు



శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి చిన్నపిల్లల డాక్టర్ చైతన్య కిరణ్ పాల్గొన్నారు. విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని పై తరగతులకు వెళుతున్న విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పా ట్రిక్, ఏజీఎం రామిరెడ్డి, ఆర్ ఐ బి సురేష్ ప్రిన్సిపాల్ యాస్పీ వైస్ ప్రిన్సిపాల్ భవాని పాల్గొన్నారు.

# జగన్ ను చుట్టేస్తున్న కేసులు

**విజయవాడ, ఏప్రిల్ 5, పెన్ పవర్:**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గతంలో జరిగిన హత్య కేసులు మెడకు చుట్టుకునేలా ఉన్నాయి. ఒకవైపు పరిటాల సునీత తన భర్త పరిటాల రవి హత్యకు కారణం జగన్ అని ఆరోపించడం సంచలనం కలిగించింది. రెండు దశాబ్దాల క్రితం జరిగిన హత్య కేసులో జగన్ ప్రమేయం ఉందని ఆమె చెబుతూ హంతకులకు జగన్ ప్రోద్బలం ఉందని పరిటాల సునీత తెలిపారు. జగన్ సహకారంతోనే తన భర్త పరిటాల రవి హత్య జరిగిందన్న ఆరోపణలతో ఫ్యాన్ పార్టీ కొంత ఉక్కపోతకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిటాల రవి 2005లో హత్యకు గురయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంటే 2025 లో పరిటాల సునీత జగన్ ప్రమేయం ఉందని ఆరోపించడం ఏంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.. పరిటాల రవి హత్య జరిగిన సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హత్యపై నాడు సీబీఐ విచారణకు కూడా ఆదేశించడానికి సిద్ధమయ్యారని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. హత్యపై తర్వాత అనేక ప్రభుత్వాలు మారాయని, వారు విచారణ జరిపినా అసలు నిజం వెలుగు చూసి ఉండేదని చెబుతున్నారు. కానీ రెండు దశాబ్దాల తర్వాత ఇలాంటి ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ ప్రేరేపితమైనవని కొట్టిపారేస్తున్నారు. అయితే సునీత చేసిన వ్యాఖ్యలు కొంత జగన్ తోపాటు పార్టీని కూడా ఇబ్బందిపెట్టేవే. ఇప్పటికీ పరిటాలకు వీరాభిమానులున్నారు. ముఖ్యంగా రాయలసీమలో రవి ప్రభావం అనేక నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశముంది. మరోవైపు వైఎస్ వివేకానందరెడ్డి హత్య పై కూడా స్వయంగా సోదరి వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. జగన్ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అవినాష్ రెడ్డిని దోషిగా చూపుతూ ఆమె ఇచ్చిన ప్రకటనలు పార్టీకి ఇబ్బంది కలిగించేలా కనిపిస్తున్నాయి. వైఎస్ వివేకా మర్డర్ జరిగి కూడా ఆరేళ్లుదాటిపోయింది. సీబీఐ విచారణ కూడా చేపట్టింది. అయినా ఇంత వరకూ హత్యకు జరిగిన కారణాలను ఎవరూ గుర్తించలేకపోయారు. ఈ కేసులో కొందరు నిందితులు అరెస్టయినప్పటికీ, అన్నీ వేళ్లూ జగన్ నివాసం వైపు చూపుతున్నాయి. అవినాష్ రెడ్డిని జగన్ రక్షించడం వల్లనే కేసుల నుంచి తప్పించుకోగలిగారని వైఎస్ షర్మిల పరోక్షంగా విమర్శలను ఎక్కుపెట్టడం



చర్చనీయాంశమైంది. అవినాష్ రెడ్డి కారణంగా సునీతకు ఆమె పిల్లల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోవడంతో పాటు దర్యాప్తు అధికారులను కూడా బెదిరించడం అవినాష్ రెడ్డి కే చెల్లుతుందని, అయినా అవినాష్ రెడ్డి బెయిల్ పై బయట తిరుగుతున్నారని వైఎస్ షర్మిల అంటున్నారు. పేరుకు అవినాష్ రెడ్డి పేరును ప్రస్తావించినా పరోక్షంగా జగన్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ వివేకా హత్య కేసులో జగన్ ను ప్రజల ముందు దోషిగా పెట్టే ప్రయత్నం షర్మిల చేస్తుందని ఇట్టే అనుకోవాలి. ఇప్పుడు ఈ రెండు హత్య కేసులు జగన్ ను చుట్టుముట్టాయని చెప్పాలి. వేర్వేరు హత్య కేసులయినా జగన్ కు రాజకీయంగా కొంత ఇబ్బందికరమైన వాతావరణం అనే చెప్పాలి.

**షర్మిల తీవ్ర విమర్శలు**

వైఎస్ జగన్ పై సోదరి షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. సరస్వతి పవర్ షేర్ల అవగాహన ఒప్పందంపై స్వయంగా సంతకం చేసిన జగన్ ఇప్పటి వరకూ ఆస్తి ఇవ్వలేదని అన్నారు. తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారని, ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించి జగన్ తల్లిని కూడా మోసం చేశారని మండిపడ్డారు. స్వయంగా తల్లిని మోసం చేసిన కొడుకుగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్న షర్మిల తల్లిపై కేసు వేసిన కుమారుడిగా, మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మామగా ఆయన హిస్టరీలో మిగిలిపోతారని అన్నారు. జగన్ కు ఎంత మేరకు విశ్వసనీయత ఉందో తెలుసుకోవాలని వైసీపీ నేతలకు షర్మిల కోరారు. జగన్ నమ్మదగిన నేత కాదని షర్మిల పేర్కొన్నారు.

# 19న అవిశ్వాస తీర్మానం

**విశాఖపట్టణం, ఏప్రిల్ 5, పెన్ పవర్:**
విశాఖ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. అవిశ్వాస తీర్మాన రాజకీయం అనేక మలుపులు తిరుగుతోంది. ఇప్పటివరకు ఒక ఎత్తు.. ఇకనుంచి మరో ఎత్తు అన్నట్టు పరిస్థితి ఉంది. అవిశ్వాస తీర్మానం గెలిచేందుకు అవసరమైన వ్యూహాన్ని టిడిపి కూటమి అనుసరిస్తుంది. అవిశ్వాసాన్ని ఎదుర్కొనేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధపడుతోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందు జాగ్రత్త చర్యగా తమ కార్పొరేటర్ లను సేఫ్ జోన్ లోకి పంపింది. బెంగళూరు శిబిరానికి తరలించినట్లు తెలుస్తోంది. మరోవైపు జనసేన సైతం తాజాగా జాగ్రత్తలు పడినట్లు సమాచారం. టిడిపి సైతం తమ కార్పొరేటర్ లను ఏకంగా దేశం దాటించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతోందిగ్రేటర్ విశాఖలో 98 డివిజన్లు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 చోట్ల విజయం సాధించి గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 29 స్థానాలతో ద్వితీయ స్థానంలో నిలిచింది తెలుగుదేశం పార్టీ. జనసేన నుంచి ముగ్గురు గెలిచారు. వామపక్షాలతో పాటు బిజెపి ఒక్కో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఓ అయిదు చోట్ల ఇండిపెండెంట్ ల సైతం గెలుపొందారు. అయితే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన
తర్వాత చాలామంది కార్పొరేటర్లు గుడ్ బై చెప్పారు. టిడిపి తో పాటు జనసేనలో చేరిపోయారు. దీంతో ఆ పార్టీ బలం తగ్గింది. అదే సమయంలో జనసేన బలం 11 కు పెరిగింది. ఓ పదిమంది వరకు తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. మరో 12 మంది వరకు ఎక్స్ ఆఫీసుయో సభ్యులు ఉన్నారు. దీంతో సునాయాసంగా గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకోవచ్చని భావిస్తోంది టిడిపి. ఈ నెల 19న జీవీఎంసీలో మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెడతారని తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. కూటమికి సరిపడినంత బలం లేదని వైసీపీ చెబుతోంది. తమ పార్టీ కార్పొరేటర్లు తమ శిబిరంలోనే ఉన్నారని చెప్పుకొస్తోంది. అయితే నాలుగు దశాబ్దాల తర్వాత మేయర్ పీఠం టిడిపికి వస్తుండడంతో ఆ పార్టీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. రెండు రోజుల కిందట ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనకు వచ్చారు నారా లోకేష్. ఆ సమయంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. అందుకే టిడిపి నేతలు ఒక వ్యూహం ప్రకారం వైయస్సార్ కాంగ్రెస్ కార్పొరేటర్ లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇంతవరకు జనసేనకు ఉన్న కార్పొరేటర్ల బలం 11. జనసేన ఇంతవరకు వారిని ఎటువంటి శిబిరాలకు తరలించలేదు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల
నేపథ్యంలో డిప్యూటీ మేయర్ పదవిని జనసేన కోరుతున్నట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఇద్దరు డిప్యూటీ మేయర్లు ఉన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా జనసేన కొత్త షరతు పెడుతోంది. మేయర్ పదవి టిడిపి తీసుకుంటే.. ఏకైక డిప్యూటీ మేయర్ పదవిని తమకు విడిచి పెట్టాలని జనసేన డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇదే విషయంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా మాట్లాడారు. డిప్యూటీ మేయర్ పోస్ట్ కోసం ఆ రెండు పార్టీల మధ్య గొడవ జరుగుతోందని చెప్పుకొచ్చారు. విశాఖ మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్ పోస్టులను సైతం తామే పదిలం చేసుకుంటామని.. అవిశ్వాస తీర్మానాన్ని ఓడించి తీరుతామని ఆయన నమ్మకంగా చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# స్టీల్ ప్లాంట్ నుంచి 3,823 ఉద్యోగులు తొలగింపు

## సమ్మెకు సిద్ధమౌతున్న కార్మిక సంఘాలు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 5, పెన్ పవర్:**
వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు విషయంలో యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదు. దశలవారీగా తొలగిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు దశల్లో 2,603 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. ఇప్పటకే 1,223 మంది పర్మినెంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ -ఆర్ఐఎన్ఎల్) ప్రైవేటీకరణ పనులు చకచక జరుగుతున్నాయి. ఒకపక్క అధికార టీడీపీ నేతలు ప్రైవేటీకరణ కాదని చెబుతున్నారు. కానీ మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో చోటు చేసుకున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అనుకూల విధానాలు అమలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు జరుగుతోంది. పర్మినెంట్ ఉద్యోగులను వీఆర్ఎస్ ద్వారా ఇంటికి పంపించే చర్యలు చేపడుతున్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మూడు నెలలకు 1,400 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించాలని, అలా ఏడాదికి 5,600 మంది ఉద్యోగులను తొలగించాలని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే గతంలో 1,100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించగా, తాజాగా మరో 1,503 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇంటికి పంపారు. మరో 440 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెన్యూవల్ చేయకుండా బయట ఉంచారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు కొనసాగుతున్నాయి. ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి యాజమాన్యంపై రోజు రోజుకు పెరుగుతున్న ఒత్తిడి కారణంగా.. ప్రతిరోజూ వందల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తున్నారు. మొదటిలో మెడికల్ ఫిట్‌నెస్ లేనివారిని, 55 ఏళ్ల పైబడినవారిని తొలగించాలని యాజమాన్యం




నిర్ణయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. స్టీల్‌ప్లాంట్‌లో దాదాపు 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, దాదాపు 10,000 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఇప్పటి వరకు 2,603 మందిని తొలగించారు. పర్మినెంట్ ఉద్యోగుల్లో 1,223 మంది వీఆర్ఎస్ తీసుకున్నారు. ఇలా దశలవారీగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగులు సంఖ్యను తగ్గిస్తున్నారు. ఉద్యోగుల సంఖ్య తగ్గుదల స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని, ఇప్పటికే సెయిల్‌తో పోల్చితే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఉద్యోగులను తగ్గించడంతో మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె సైరన్ మోగింది. ఈనెల 16 నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. మొత్తం 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లనున్నట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం తీసుకుంది. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చే వరకు సమ్మె చేపట్టాలని నిర్ణయించింది. సమ్మెకు ముందుగా శనివారం కూర్మన్నపాలెంలో భారీ రాస్తారోకో చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న రీజనల్ లేబర్ కమిషనర్‌తో మరోసారి చర్చలు జరపాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అనంతరం సమ్మెలోకి కాంట్రాక్ట్ ఉద్యోగులు వెళ్లనున్నారు

# ట్రంప్ దెబ్బకు రొయ్యలు ఫట్



**ఏలూరు, ఏప్రిల్ 5, పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. అమెరికాకు మనదేశం నుంచి కొన్ని కోట్ల రూపాయల సముద్ర ఆహారం ఎగుమతి అవుతుంది. ట్రంప్ వీటిపై కూడా 27.83 శాతం సుంకాలు అమలు చేసే అవకాశం ఉంది. దీంతో అమెరికాలో రొయ్యల ధర పెరుగుతుంది. మనదేశం నుంచి వాటి ఎగుమతులు తగ్గే అవకాశం ఉండడంతో ఇక్కడ రొయ్యల ధరలు తగ్గుతాయి. దీంతో రొయ్యల వ్యాపారంలో ఉన్న వారి ఆదాయం తగ్గుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో దీని ప్రభావం అప్పుడే పడింది.
ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లాలో కిలో రొయ్యల ధర రూ.40కి దిగజారింది. మనదేశం నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యే మాంస ఉత్పత్తుల్లో రొయ్యలు మూడవ స్థానంలో ఉన్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి అత్యధికంగా 1.20 లక్షల ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నారు. ఇక్కడ ప్రతి ఏడాది 4 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుంది. అందులో ఏకంగా, 3.5 లక్షల టన్నులు విదేశాలకు ఎగుమతి చేస్తారు. అమెరికా ప్రతీకార సుంకాలు విధించడంతో దీనిపై తీవ్ర ప్రభావం పడింది. బుధవారం 100 కౌంట్ రొయ్య ధర కిలో రూ.240. ఆ మరుసటి రోజే రూ.200కి పడిపోయింది. మామూలుగా 40, 30, 20 కౌంట్లు ఉండే రొయ్యలనే యూఎస్‌కు పంపుతారు. ట్రంప్ విధించిన సుంకాలను వంకలుగా చూపిస్తూ వాటిపై గరిష్ఠంగా కిలోకు రూ.30-40 వరకు తగ్గించడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు

# బెయిల్ ప్రదక్షిణలు...

**విజయవాడ, ఏప్రిల్ 5, పెన్ పవర్:** ఏపీలో వైసీపీ నేతలకు అరెస్ట్ భయం పట్టుకుందా.. ఒక్కో శాఖలో జరిగిన తప్పులను తోడుతున్నారా.. తాజాగా లిక్కర్ స్కామ్ అలిగేషన్స్ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇదే కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి, కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. దీంతో సీఐడీ విచారణ వేగవంతం చేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. ఇటు మరో మాజీ మంత్రి కాకాణి సైతం పోలీసులకు చిక్కకుండా దోబూచులాడుతున్నారట. ఏపీలో వైసీపీ నేతలను అరెస్ట్ భయం వెంటాడుతోందనే టాక్ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను వెతికే పనిలో పడింది కూటమి సర్కార్. ఏ నాయకుడు ఏ చిన్న తప్పు చేసినట్టు ఆధారం దొరికినా వదిలిపెట్టడం లేదు. కూపీలాగి జైల్లో కూర్చోబెడుతోంది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నుంచి మొన్న పోసాని కృష్ణమురళి వరకు ఇదే తంతూ జరిగింది. తాజాగా ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ మళ్లీ తెరపైకి వచ్చింది. ఏపీలో వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని కూటమి సర్కార్ మొదటి నుంచి చెప్పుకుంటూ వస్తోంది. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేసిందని ఆరోపిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో రకరకాల మద్యం బ్రాండ్లు తెచ్చి వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని లెక్కలు బయటపెడుతోంది. అయితే మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఉచ్చు బిగుసుకునేలా ఉందనే ప్రచారం ఇప్పుడు ఊపందుకుంది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే.
దీనిపై గతేడాది సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డిని విచారించారు. ఆయన ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. దీంతో తనను ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు మద్యం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైంది. సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు కసిరెడ్డి. విచారణ జరిపిన న్యాయస్థానం కసిరెడ్డి పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో కర్త కర్మ క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డే అంటూ ఒకప్పటి వైఎస్సార్సీపీ ఎంపి విజయసాయిరెడ్డి కూడా ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈకేసులో సీఐడీ వేగం పెంచుతుందనే అంచనాలు నెలకొన్నాయ్. గత ప్రభుత్వ హయాంలో భారీగా లిక్కర్ స్కామ్ జరిగిందని.. ఇది ఢిల్లీకంటే చాలా పెద్దదని టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు పార్లమెంట్‌లో ప్రకటించడం..తర్వాత హోంమంత్రి అమిత్‌షాని కలవడం కూడా గుర్తుండే ఉంటుంది. తన దగ్గరున్న ఆధారాలను కూడా ఆయన ఏపీ సీఎం చంద్రబాబుకి వివరించారు. ఈ పరిణామాలన్నీ కూడా సీఐడీ దూకుడుకు దోహదపడేలా ఉన్నాయి. ఇదిలా ఉంటే మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సైతం అరెస్ట్ భయంపట్టుకుదని ప్రచారం ఏపీ పాలిటిక్స్‌లో చక్కర్లు కొడుతోంది. నెల్లూరు క్వార్జ్ అక్రమ తరలింపు కేసులో విచాణకు రావాలని మూడు సార్లు పోలీసులు నోటీసులు ఇచ్చినా.. ఆయన విచారణకు రావడం లేదు. విచారణ మాట పక్కన పెడితే అసలు కాకాణి పోలీసులకు అందుబాటులోకి రావడం లేదు. సోషల్ మీడియాలో మాత్రం తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని పోస్టులు పెడుతున్నారు. మరోసారి కార్యకర్తలకు ఫోన్ చేసి తాను నెల్లూరులోనే ఉన్నట్లు చెబుతున్నారట. ఇలా కాకాణి ఎక్కడ ఉన్నారో క్లారిటీ ఇవ్వకుండా పోలీసులతో దోబూచులాడుతున్నారని పొలిటికల్ సర్కిళ్లలో వినిపిస్తున్న టాక్. ఏది ఏమైనా కొందరు వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. మరికొందరు నేతలు మాత్రం విచారణకు పిలిచినా రాకుండా తిరుగుతున్నారు. భవిష్యత్‌లో ఏపీలో ఇంకెన్ని పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఉత్కంఠను క్రియేట్ చేస్తోంది

# రామయ్య ఆలయంలో వసంత పక్ష ఉత్సవాలు

**భద్రాద్రి కొత్తగూడెం: పెన్ పవర్:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారామచంద్ర స్వామి వారు పక్ష ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి.. ఉగాది నుండి వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవములు జరుగుతున్నాయి. ఈ ఉత్సవములు మొదటిగా ఉగాది నుండి నవమి వరకు మనకు వసంత నవరాత్రులు అని , రెండోది . సప్తమి నుండి పూర్ణిమ వరకు నవాహ్నిక బ్రహ్మోత్సవాలు అని ఈ రెండు కలిపి ఈ వసంత పక్ష ఉత్సవాలుగా ఈ భద్రాచల క్షేత్రంలో చేయడం అనేది సంప్రదాయం ...
బ్రహ్మోత్సవాలలో బాగంగా గరుడ పట ఆవిష్కరణ,, అగ్నిమధానం, హోమాలు నిర్వహిస్తున్నారు. ధ్వజారోహణ జరిగి ఆ గరుత్మంతుడికి నైవేద్యం పెట్టి ఆ ప్రసాదం సంతానం లేని వారికి ఇస్తే గర్భదోషాలు పోతాయి అని నమ్మకం.
కళ్యాణ క్రతువులో భాగంగా శనివారం సాయింత్రం ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించి ఆదివారం ఉదయం సీతారామచంద్ర. స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తారు. .

# దిల్లీ హ్యాట్రిక్ విజయం.. చెన్నై హ్యాట్రిక్ ఓటమి



**హైదరాబాద్ పెన్ పవర్:**చెన్నై: ఐపీఎల్-18 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో చెన్నైపై దిల్లీ క్యాపిటల్స్ 25 పరుగుల తేడాతో విజయం సాధించింది. 184 పరుగుల లక్ష్యఛేదనలో సీఎస్కే 158/5 స్కోరుకే పరిమితమైంది. విజయ్ శంకర్ (69లిబీ 54 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) ఒక్కడే పోరాడాడు. రచిన్ రవీంద్ర (3), డేవాన్ కాన్వే (13), రుతురాజ్ గైక్వాడ్ (5), శివమ్ దూబె (18), రవీంద్ర జడేజా (2) పరుగులు చేశారు. ఎంఎస్ ధోనీ (30బీ 26 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) నాటౌట్‌గా నిలిచాడు. దిల్లీ బౌలర్లలో విప్రాజ్ నిగమ్ 2, మిచెల్ స్టార్క్, ముకేశ్ కుమార్, కుల్‌దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. దిల్లీకి ఇది వరుసగా మూడో విజయం కాగా.. చెన్నైకి హ్యాట్రిక్ ఓటమి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన దిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (77బీ 51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ శతకంతో అదరగొట్టాడు. అభిషేక్ పొరెల్ (33బీ 20 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. అక్షర్ పటేల్ (21బీ 14 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), సమీర్ రిజ్వీ (20బీ 15 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ (22లిబీ 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. సీఎస్కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2, రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్, మతీశా పతిరన చెరో వికెట్ తీశారు.

# డుప్లెసిస్ స్థానంలో సమీర్ రిజ్వి.. సఫారీ పవర్ హిట్టర్‌పై నమ్మకం లేదా..?







**హైదరాబాద్ పెన్ పవర్:** చెపాక్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య శనివారం (ఏప్రిల్ 5) మ్యాచ్ ప్రారంభమైంది. ఈ హై వోల్టేజ్ సమరంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒక మార్పుతో బరిలోకి దిగుతుంది. ఓపెనర్ డుప్లెసిస్ స్థానంలో సమీర్ రిజ్వి ప్లేయింగ్ 11 లోకి వచ్చాడు. ఇక్కడ ఆసక్తికర విషయం ఏమిటంటే ఒక ఫారెన్ ప్లేయర్ స్థానంలో సమీర్ రావడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. వాస్తవానికి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో సౌతాఫ్రికా పవర్ హిట్టర్ డోనోవన్ ఫెర్రీరా ఉన్నాడు. అంతర్జాతీయ టీ20 మ్యాచ్ లు ఆడడంతో పాటు.. ప్రపంచ టీ20 లీగ్ లు ఆడిన అనుభవం ఉంది. ఢిల్లీ సమీర్ రిజ్వికి అవకాశం ఇవ్వడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే అతను కూడా మెరుపులు మెరిపించగలడు. పైగా ఇండియా ప్లేయర్ కు అవకాశమిస్తే భవిష్యత్తుకు భరోసా ఉంటుంది. సమీర్ రిజ్వి ఇప్పటివరకు 10 ఐపీఎల్ మ్యాచ్ ల్లో 115 స్ట్రైక్ రేట్ తో 60 పరుగులు మాత్రమే చేశాడు. గత సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడి ఘోరంగా విఫలమయ్యాడు. 2025 మెగా ఆక్షన్ లో ఈ యువ బ్యాటర్ ను రూ. 95 లక్షలకు ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. ఈ మ్యాచ్ లో రిజ్వి ఎంతవరకు ప్రభావం చూపిస్తాడో చూడాలి. ఈ మ్యాచ్ విషయానికి వస్తే టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ మొదట బ్యాటింగ్ చేస్తుంది. ప్రస్తుతం 13 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. రాహుల్ (49), రిజ్వి(7) క్రీజ్ లో ఉన్నారు. అభిషేక్ పోరెల్ (33), అక్షర్ పటేల్ (21) పర్వాలేదనిపించగా.. జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ డకౌటయ్యాడు. చెన్నై బౌలర్లలో జడేజా, నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు.

# నెక్స్ట్ మ్యాచ్ కు కూడా రోహిత్ శర్మ డౌటే?





- ఐపీఎల్ లో పేలవ ప్రదర్శనతో నిరాశ పరుస్తున్న రోహిత్
- గాయం కారణంగా నిన్నటి మ్యాచ్ కు దూరం
- కొన్ని రోజులు విశ్రాంతిని ఇవ్వాలని నిర్ణయించామన్న హెడ్ కోచ్ జయవర్ధనే

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ లో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ తన పేలవ ప్రదర్శనతో అందరినీ తీవ్ర నిరాశకు గురి చేస్తున్నాడు. ఆడిన మూడు మ్యాచ్ లలో 0, 8, 13 పరుగులు మాత్రమే చేశాడు. మొన్న లక్నోతో జరిగిన మ్యాచ్ లో రోహిత్ ఆడలేదు. టాస్ సమయంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ... గాయం కారణంగా రోహిత్ ఆడటం లేదని ప్రకటించాడు.
మొన్నటి మ్యాచ్ కు ముందు ఒక వీడియో వైరల్ అయింది. ప్రాక్టీస్ సమయంలో రోహిత్ మోకాలిపై బంతి తగిలినట్టు వీడియోలో కనిపించింది. మ్యాచ్ తర్వాత ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ జయవర్ధనే మాట్లాడుతూ... రోహిత్ కు మోకాలి దగ్గర గాయమయిందని చెప్పారు. రోహిత్ కు కొన్ని రోజులు విశ్రాంతిని ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు.వరుసగా విఫలమవుతున్న రోహిత్ ను మూడో మ్యాచ్ లో ఇంపాక్ట్ ప్లేయర్ గా తీసుకొచ్చారు. నాలుగో మ్యాచ్ లో పక్కన పెట్టేశారనే ప్రచారం కూడా జరుగుతోంది. రోహిత్ కు కొన్ని రోజులు విశ్రాంతిని ఇస్తామని జయవర్ధనే చెప్పడంతో... తదుపరి మ్యాచ్ లో కూడా రోహిత్ ఆడటం అనుమానంగానే కనిపిస్తోంది.



# నేచురల్ స్టార్ కి భన్సాలీ ఆఫరా?

నేచురల్ స్టార్ నానికి భన్సాలీ ఛాన్స్ ఇచ్చాడా? నాని సైతం ఆఫర్ పట్ల పాజిటివ్ గా ఉన్నాడా? అంటే అవుననే ప్రచారం బాలీవుడ్ మీడియాలో మొదలైంది. వివరాల్లోకి వెళ్తే ప్రస్తుతం రణబీర్ కపూర్ హీరోగా సంజయ్ లీలా భన్సాలీ %-%లవ్ అండ్ వార్%-% చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా అలియాభట్ నటిస్తోంది. పెళ్లైన తర్వాత ఇద్దరు కలిసి నటిస్తోన్న మరో క్లాసిక్ లవ్ స్టోరీ ఇది.

బన్సాలీ మరోసారి అద్భుతమైన ప్రేమ కథనే వెండి తెరపై ఆవిష్కరిస్తున్నాడనే ప్రచారం పీక్స్ లో జరుగుతోంది. ప్రేమికుల హృదయాల్ని పిండేసే సన్నివేశాలు ఎన్నో ఉండబోతున్నాయని...కొన్ని సన్నివేశాలు వాస్తవ జీవితంలో చోటు చేసుకున్న వాటినే తీసుకుంటున్నట్లు కూడా ప్రచారంలో ఉంది. తాజాగా ఇదే సినిమాలో నేచురల్ స్టార్ నానిని కూడా భాగం చేయాలని బన్సాలీ ప్లాన్ చేస్తున్నాడు.ఓ కీలక పాత్ర కోసం రంగంలోకి దింపాలని ట్రై చేస్తున్నాడుట. సినిమాలో నానికి హీరోయిన్ కూడా ఉంటుం దిట. కథలో భాగంగా ఇద్దరూ భార్య భర్తల పాత్రలు పోషిస్తున్నారుట. ఈ జోడికి కూడా ప్లాష్ బ్యాక్ లో ఓ స్ట్రాంగ్ లవ్ స్టోరీ ఉంటుందట. ఈ పాత్రలకు బాలీవుడ్ హీరో, హీరోయిన్లు కంటే సౌత్ వాళ్లు అయితే పక్కాగా అడెప్ట్ చేసుకుంటారనే ఆలోచనలో భాగంగా నాని పేరు తెరపైకి వచ్చింది. అలాగే హీరోయిన్ గా కూడా సౌత్ భామనే తీసుకోవాలనుకుంటున్నారుట.తొలుత ఈ పాత్ర కోసం బన్నాలీ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని అనుకున్నాడుట. కానీ బన్నీ పాన్ ఇండియా మాస్ క్రేజ్ నేపథ్యంలో ఆయన ఒప్పుకుంటాడా? లేదా? అన్న సందిగ్ధంలో భాగంగా నానినే అప్రోచ్ అవుతున్నట్లు తెలిసింది. మరి నాని ఈ ఛాన్స్ తీసుకుంటాడా? లేదా? అన్నది చూడాలి.



స్రవంతి చొక్కరపు సొగసైన నీలం మరియు పసుపు గౌను



రలతో పాయల్ ప్రేమ వ్యవహారం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com